GOLKONDA PATRIKA
Hyderabad, Dt.
పేరేపుటి 9 ... సంచిక 251
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... ఆదివారం
21 — 10 — 1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

Estd 1925 Reg H 4

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

కుష్ఠు & బొల్లి
మా ఔషధములు ఇండియాలోనేగాక సింహళము, బర్మా, టాంగనీక (ఆఫ్రికా) మొదలగు తదితర దేశములందు ప్రఖ్యాతి గాంచినవి. పేలాది రోగుల నుద్ధరించిన దేశీయ మొదటి కంపెనీ నలహా, కేట్లాగు ఉచితము.
రెడ్డి అండ్ కో; (రిజిస్టర్డు) స్థాపితము: 1920
బ్రాంచి ఆఫీసు 3560 కింగ్సువే సికింద్రాబాదు.
H. O. గోపాలపురం, (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

కొత్తరాష్ట్రపు సంరక్షణకు దక్షుడగు నాయకుని ఎన్నిక నేడే

శ్రీసంజీవరెడ్డి గెలుపు ఖాయమైనట్లే

కర్నూలు వాతావరణం

అసెంబ్లీవిడ్కో యుదినసమావేశప్రముఖత కూడా గమనించనంత హడావుడి

(మా ప్రత్యేక విలేఖరి) కర్నూలు, అక్టో 20

ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ నాయకుని ఎన్నికకు యింకా ఒక్కరోజు గడువులో ఇక్కడ పోటీ తప్పని సరియైన వాతావరణంమధ్య సన్నాహాలన్నీ పూర్తి అవుతున్నాయి. శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ హైద్రాబాద్ నుండి కాంగ్రెస్ శాసనసభ్యులు రావడంతో విజయావకాశం సన్నగిల్లినట్లు భావించిన శ్రీ గోపాలరెడ్డివర్గంకూడా యిక యీ తప్పనిసరిపోటీ వాతావరణంలో గ్రుక్కిళ్ళుమ్రింగు తున్నది.

నాయకుని ఎన్నిక సమావేశానికి అధ్యక్షత వహించనున్న కాంగ్రెస్ కార్యకర్త శ్రీకున్నారాయణ రేపు ఉదయం ఇక్కడికి వస్తున్నారు. హైద్రాబాద్ ముఖ్యమంత్రి ఇ॥ వి. రామకృష్ణరావు, మండుముల నరసింగరావు, పండిత నరేంద్రజీగార్లు రేపు ఉదయం బయలుదేరి సరిగా సమయానికి ఇక్కడికి చేరుకుంటారు. శ్రీయుతులు రాజలింగం, తల్లెర్లపాలు మంతరావు, శాంతాబాయి, పాణిపాక్ చేకం, డా॥ మేల్కోటే, ఎల్లోటే, మానూరూ వేగంగార్లు యీ రాత్రి రైలులో కర్నూలుకు బయలుదేరి ఉదయానికి చేరుతున్నారు. వీరంతా శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారు.

ఆఖరి ప్రయత్నంకూడా విఫలం

డా॥ చెన్నారెడ్డిగారు శ్రీగోపాలరెడ్డిగారిని బలపరచవలసిందిగా ఆఖరు సారికూడా రంగారెడ్డిగారిపద్దకున్న రాత్రివెళ్ళి ప్రయత్నించారని తెలుస్తున్నది. వారు గతరాత్రిఅనుమతికి వెళ్ళి రంగారెడ్డిగారిని, కానుగోపాలరెడ్డిని బలపరుస్తున్నట్లు ప్రకటనచేయవలసిందిగా కోరినారట. కాని అందుకు రంగారెడ్డిగారు అంగీకరించలేదు. కనీసం తన చేతికి ఒక ఉత్తరం యుక్కు వ్రాసియిచ్చి అందులో నైనా తన బలం గోపాలరెడ్డికే అని సూచించవలసిందని కోరినప్పటికీ శ్రీ రంగారెడ్డిగారు కాదన్నారట. ఇక తనఆఖరు ప్రయత్నముకూడా విఫలమైన తర్వాత నేటి ఉదయం రైలులో బయలుదేరి డా॥ చెన్నారెడ్డి కర్నూలుచేరారు. వీరికి వీరిఅనుయాయులకు స్టేషన్‌లో శ్రీకోటలరెడ్డి, శ్రీలచ్చన్నగార్లు స్వాగతమిచ్చారు. డా॥రెడ్డి లచ్చన్నఇంట బసచేశారు. రాగానే అనుసరులని గోపాలరెడ్డి కాంతశ్రేణులుదర్శించారు.

నేడు హైద్రాబాద్ స్పీకర్ శ్రీ వైద్యకూడా కర్నూలుచేరారు.

ప్రస్తుతం ఇక్కడికి చేరిన తెలంగాణ ఎం.ఎల్.ఏలలో 31 మంది శ్రీసంజీవరెడ్డి వర్గంవారు, అరుగురు గోపాలరెడ్డివర్గంవారు ఉన్నారు.

మరో 12మంది రేపుచేరుకున్నారు.

ఇంతకు క్రితమే ఇక్కడి రాజకీయవాతావరణంలో శ్రీసంజీవరెడ్డి విజయావకాశాల మూలనలోనిండి ఉన్నందున డా॥ చెన్నారెడ్డిగారి కర్నూలు ఆగమనంకూడ శ్రీగోపాలరెడ్డివర్గంవారికి అంత ఉత్సాహాన్ని యివ్వకాలకపోయింది. పైగా వారి రాకతో శ్రీరంగారెడ్డిగారి బలంతగ్గి కేవలం వీనమైనా లేనివిషయం మరింత స్పష్టమైపోయినట్లయింది.

అసెంబ్లీ విడ్కోలుదినం

ఈరోజు ఇక్కడ ఆంధ్ర శాసనసభ ఆఖరురోజుసమావేశం జరిగింది. సాధారణంగా యీవిడ్కోలు సమావేశదినానికి ఉండవలసినప్రాముఖ్యం ఏమాత్రం లేకుండా పోయింది. రేపు జరుగనున్న నాయకుని ఎన్నిక కోలాహాలాలంలో అసెంబ్లీసమావేశపు ఆఖరుదిన ప్రాముఖ్యాన్ని గమనించవారేలేరు.

ఆంధ్ర ప్రదేశ్ నాయకునిఎన్నిక వ్యవహారం వివాదాస్పదంగా కయాలైనాటినుండి శ్రీనీలం సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని సాధారణప్రజానీకం అభిమానిస్తున్నది. ప్రజాప్రతినిధులయిన శాసనసభ్యులు తమతమ నియోజక వర్గాల్లోని యీప్రజాభిప్రాయాన్ని గమనించియే రేపుఓటు వేయడానికి నిశ్చయించినట్లు అనధికారంగా ఆంధ్రప్రదేశ్ అవతరణకు తుదోత్తరమైన ప్రజాస్వామ్య ప్రతిష్ఠను కల్పించేందుకు సిద్ధమైనట్లు తెలియవచ్చింది.

నాగార్జున సాగరు ప్రాజెక్టు ముంపు గ్రామాల రైతాంగం మహానభాధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డిగారు నడోక విజ్ఞప్తి ప్రకటన కానిస్తూ ఆంధ్రప్రదేశ్ నాయకునిగా తెలంగాణ శాసనసభ్యులు రాష్ట్ర భవిష్యత్తును దృష్టియందుంచుకొని, బకమత్యంతో శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని ఎన్నుకొన వలయునని కోరినారు.

హైదరాబాద్ నగర సుమాస్తాల సంఘం అధ్యక్షుడు శ్రీ మహేంద్ర శాస్త్రిగారు ఒక ప్రకటనలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయక పదవికి శ్రీ నీలం సంజీవరెడ్డిని బలపర్చుకు, తెలంగాణ అసెంబ్లీ కాంగ్రెస్‌సభ్యులు ఓటు చేయ వలసిందని విజ్ఞప్తిచేశారు.

హైద్రాబాద్‌లో శ్రీమన్నారాయణ

కర్నూలులో కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుని ఎన్నిక పర్యవేక్షణకై

హైదరాబాద్, అక్టో 20

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకున్నారాయణ అగర్వాల్ ఢిల్లీనుండి నేటిమధ్యాహ్నం కర్నూలుకు వెళ్ళుతూ నేడు ఇక్కడకు వచ్చారు. కూతవ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిఎన్నికను పర్యవేక్షించుటకు వీరు కర్నూలు వెళ్ళుతున్నారు. ఈ ఎన్నికలు రేపు జరుగవలవు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి శ్రీయుతులు వి. గోపాలరెడ్డి సంజీవరెడ్డిగారలు పోటీపడుతున్న విషయం పత్రికాపాఠకులు ఎరుగుదురు.

శ్రీకున్నారాయణ ఇక్కడ ఎన్నిక సామరస్యంతో ఏకాభిప్రాయంగా ఎట్టి పొరుపులు లేకుండా జరిగేలా చూడటమే తమ కర్తవ్యమని కాంగ్రెస్ హైకమాండ్ ఏకగ్రీవ అభ్యర్థిని బలపరచడం లేదని వివరించారు. పోటీయే తప్పనిసరి అయిన ప్రత్యర్థులవలెకాక, కక్ష) భావం మిగిలి ఉండకుండా నిష్పక్షిక పద్ధతిలో ఈ ఎన్నిక జరిగేలా కాపు చూడగలమని వివరించారు.

నేటి రాత్రి వీరు కర్నూలుకు వెళ్ళుతున్నారు. 22 వ తేదీ ఉదయం ఇక్కడికివచ్చి ఢిల్లీకి వెళ్ళిపోగలరు—

ప్రశ్నలవేసి మంత్రి పదవి సాధించుకున్న కృష్ణప్ప

బెంగుళూరు, అక్టో 20

కేంద్ర డిప్యూటీ ఆహార మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ఎలా అవదవిని సంపాదించగలిగిందీ యిక్కడవ్యయంగా వెల్లడించారు. ఆయన ఎం.పీగా ఉన్నప్పుడు ఒక మైనూరు స్నేహితుడు అమెరికానుండి చేపలను తెప్పిస్తే మైసూరు చేపల రకాలు అభివృద్ధిఅవుతాయనిఅప్పటి ఆహారమంత్రి ఖిద్వాయికి సూచించారట. దానిపై అమెరికా చేపలు మైసూరు చేపల్ని స్వాధీనపర్చుకొన్నాయట నిజమేనా అని కృష్ణప్ప పార్లమెంటులో ప్రశ్నించారు. దానికి కమ్యూనిస్టు సభ్యులంతా హర్షం ప్రకటిస్తూ నవ్వారు. కాని వెంటనే ఎక్కడ గల్లంతుగా ఉంటే అక్కడలాభం పొందజూసే నిపుణులరాష్ట్రాలోఉన్నారట, వారినికూడా తెప్పించి మన వారికి శిక్షణఇప్పించరాదా అని మరోప్రశ్న వేసేసరికి నవ్వుకున్న కమ్యూనిస్టులంతా కిమ్మనకుండా కూర్చున్నారట.

ఈప్రశ్నల వైశిష్ట్యానికి ముగ్ధుడై ఖిద్వాయి కృష్ణప్పను పిలిచి డిప్యూటీమంత్రి పదవి ఇచ్చాడట.

నెహ్రూహిమాలయ ప్రాంతారణ్యవిహారం

బహుఖడ్గ మృగాల సందర్శనం

జోర్హట్, అక్టో 20

అస్సాం పర్యటన సందర్భంగా నేడు ప్రధాని నెహ్రూ హిమాలయ పర్వత ప్రాంతారణ్యాల్లో గ్రుమ్మరి దూరదర్శిని సహాయంతో అక్కడ విచ్చలవిడిగా తిరుగుతున్న ఖడ్గమృగాలనేరం చూశారు. ఈప్రాంతారణ్యం ఖడ్గమృగాలకు ప్రశస్త ప్రఖ్యాతమైనది. ఆ అరణ్యంలోని పచారావృద్ధమైన ఏనుగు 'షేర్ ఖాన్' పై ఎక్కి ప్రధాని నెహ్రూ యీఅరణ్య విహారంచేస్తుంటే ఫొటోగ్రాఫర్లు తృప్తితీరా ఫొటోలు తీసుకున్నారు.

చౌ నేపాల్ పర్యటన త్వరలో రాక

ఖాట్మండు, అక్టో 20

నేపాల్‌లో పర్యటనకు ప్రధాని టంకాప్రసాద్ ఆచార్య అందజేసిన ఆహ్వానాన్ని చైనాప్రధాని చౌఎన్‌లై అంగీకరించారు. ఆయన ఎప్పుడు వచ్చేదీ తర్వాత ప్రకటింపబడుతుంది.

నెల రోజుల చైనా, జపాన్ పర్యటన అనంతరం శ్రీ ఆచార్య యీనెల ఖాట్మండు చేరారు.

ఆయన విలేఖరులతో మాట్లాడుతూ చైనా నిజంగా కాంక్షిస్తున్నదని తాను విశ్వసించానన్నారు.

ఆంధ్రప్రదేశావతరణోత్సవాలు

సికింద్రాబాద్, అక్టోబరు 20

సికింద్రాబాద్‌మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం నిన్ననమావేశమై ఆంధ్రప్రదేశావతరణోత్సవాలకు 1500 రూపాయలు భవనాలకు విద్యుద్దీపాలంకరణకు చేయడానికి మంజూరుచేసింది. మేయర్ శ్రీకులాసీ అధ్యక్షతన ఏర్పాటైన ఉత్సవకమిటీకి మరో పాయింటు మంజూరైంది.

చరిత్ర, భూగోళం, సాహిత్యం పరిశోధనలకు స్కాలర్‌షిప్‌లు

న్యూఢిల్లీ, అక్టో 20

చరిత్ర, భూగోళం, అంతర్జాతీయ శాస్త్రం, గణిత శాస్త్రం, సాహిత్యం, మానవశాస్త్రం, మొదలైన వాటిలో ఒక దానిలో మాస్టర్సు డిగ్రీగాని దానికి సమానమైన యితర డిగ్రీగాని పొంది భారతదేశంలోనే ఉన్నతవిద్య శోధనలు సాగించదల్చిన వారికి స్కాలర్‌షిప్పులు యివ్వడానికి భారతప్రభుత్వం 1953 లోనేఒక పథకాన్ని అమలు జరిపిందనీ ఆ పథకం క్రింద 1953లో 31 మందికీ 1954లో 51 మందికి 1955 లో 39 మందికీ స్కాలర్‌షిప్పులు యివ్వబడ్డాయనీ భారత విద్యామంత్రిత్వ శాఖ యోక్క ఒక ప్రకటన తెలుపుకున్నది.

శ్రీప్రభాకరరావు

హైదరాబాద్, అక్టో 20

ఆంధ్రభూదాన సమితి కన్వీనర్ డాక్టర్ ప్రభాకర్‌రావు రేపు హైద్రాబాద్ వస్తున్నారు. వీరు రాష్ట్ర భూదానసమితిశాయకులతో భూదాన ఉద్యమానికి సంబంధించిన విషయాల చర్చిస్తారు.

ఐదుగురు షేకబ్దుల్లా శిష్యుల విడుదల

కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయనభా చర్చలో పాల్గొనేందుకు

శ్రీనగర్, అక్టో 20

జమ్మూ - కాశ్మీర్‌లోని వివిధ జైళ్ళనుండి నేడు షేకబ్దుల్లా అనుయాయులు అయిదుగురు విడుదల చేయబడ్డారు.

సోమవారం నుండి జమ్మూ - కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయనభ సమావేశం జరుగుతుంది. మూసాయిదా రాజ్యాంగం చర్చకువస్తుంది ఈ చర్చలో పాల్గొనేందుకు వీరు విడుదల చేయబడ్డారు. వీరు రాజ్యాంగ నిర్ణయనభలో సభ్యత్వం గలవారే.

జమ్మూ - కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయనభ సమావేశం నవంబరు 17 వరకు సాగుతుంది.

అబ్దుల్లా అనుయాయులు విడుదల అయ్యారుగాని షేకబ్దుల్లా విడుదల కాగల సూచన లేమీ లేవు.

నేడు విడుదలైన అయిదుగురు వీరు:

(1) మీర్జాఅఫజల్ బేగ్, (మాజీ మంత్రి), (2) ముబారిక్ షా (మాజీ డిప్యూటీమంత్రి). (3) గులాంమహ్మద్ బేగ్, (4) అబ్దుల్‌గనీగోని, (5) హకీం హబీబుల్లా.

హబీబుల్లా, ముబారిక్‌షాలు శ్రీనగర్ సెంట్రల్ జైలులోనుండి విడుదలయ్యారు. వీరు ప్రభుత్వం కల్పించిన రవాణా సౌకర్యాన్ని నిరాకరించి టాంగాల్లో ఇండ్లకు వెళ్ళారు.

మిగిలినవారు శ్రీనగర్ నుండి ప్రయాణమయ్యారు-

తమిళులకు అన్ని రక్షణలూ ఉంటాయి

తిరుత్తణి ఉద్యమం మద్రాసు నాయకుల ప్రేరణే ఫలితమని శ్రీ సంజీవరెడ్డి

కర్నూలు, అక్టో 20

మద్రాసు- ఆంధ్ర పరిహద్దు విశాలాలను జోనల్ కౌన్సిలుద్వారా పరస్పర సంప్రదింపులతో పరిష్కరించుకోవాలనీ అంతేకాక పరిహద్దు కమీషన్ ఏర్పాటు అసంభవమనీ కేంద్రం భావిస్తున్నదని నేడు ఆంధ్ర అసెంబ్లీ విడ్కోలు దిన సమావేశములో ముఖ్యమంత్రి శ్రీ వి. గోపాలరెడ్డి గారన్నారు.

ఆంధ్ర ప్రభుత్వం పరిహద్దు సర్దుబాట్లు ఉండరాదని ఎన్నడూ అనలేదనీ కాని జరిగేసర్దుబాట్లన్నీ సిద్ధాంతం ప్రకారం జరగాలని కోరుకున్నదనీ ఆయన పేర్కొన్నారు.

తమిళనాడు ఆంధ్రరాష్ట్రంలోఉన్న విభాగాన్నికూడా కలుపుకు వెళ్ళాలని మద్రాసు ప్రభుత్వం క్లెయిము చేయజాలదని నేనన్నట్టుగా ప్రకటిస్తున్నానని గోపాలరెడ్డి అన్నారు. ఆంధ్ర రాష్ట్రం తెలుగు భాషఎక్కువ మాట్లాడేజిల్లాలతోనే ఏర్పడుతున్నదనీ పరిహద్దు సర్దుబాట్లు తర్వాత చేసుకోవచ్చునని ప్రధాని నెహ్రూయే ప్రకటించిఉన్న విషయం ఆయన గుర్తుకు తెచ్చారు.

పరిహద్దుల గురించి ఆంధ్ర-మద్రాసు ప్రభుత్వాలమధ్య చర్చలు ప్రతిష్టంభనకు గురిఅయ్యాయని ఆయన తెలిపారు-

తిరుత్తణి మద్రాసు రాష్ట్రంలో చేరాలని చిత్తూరు జిల్లాలోని తమిళులు ఆందోళన లేవదీస్తే పోలీసులు అత్యాచారాలు జరుపుతున్నారన్న విత్తూరు జిల్లా తమిళుల ప్రతినిధి ఎస్.రంగనాథ ముదలియార్ ఆరోపణను డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి పూర్తిగా ఖండించారు.

తిరుత్తణిలో తమిళుల ఉద్యమాన్ని పోషిస్తున్నవారు మద్రాసులోని తమిళ నాయకులనీ తమిళుల హక్కులన్నీ పరిరక్షింప బడుతాయని ప్రభుత్వం తరపున హామీయిస్తున్నానని శ్రీసంజీవరెడ్డి ప్రకటించారు ఈఅనవసరపు ఉద్యమాన్ని తమిళులు విడనాడేట్లు సలహా ఇవ్వవలసిందిగా ఆయన శ్రీముదలియార్‌ను కోరారు.

ఈరోజే ఆంధ్ర అసెంబ్లీలో ప్రయివేటు విద్యాసంస్థలను చేపట్టగల అధికారం ప్రభుత్వానికిచ్చిన ఆంధ్ర

పాటిల్‌కు కేంద్ర మంత్రిపదవి వార్త

నిరాధారమని ఖండన

బొంబాయి, అక్టో 20

బొంబాయి పి-సి-సి అధ్యక్షుడు శ్రీ ఎస్-కె పాటిల్ యీరోజు కొన్ని పత్రికల్లో వెల్వడిన వార్తలను ఖండిస్తూ తనకు కేంద్ర ప్రభుత్వంలో మంత్రిత్వస్థానం యివ్వబడవచ్చునని ప్రచురితమైనవార్త పూర్తిగానిరాధారమన్నారు. ఇదంతా పాటిల్ మంత్రిఅయితే బాగుండునుకొనేవారు తెచ్చిన వదంతేగాని నిజమేమీ లేదనికూడా ఆయన పేర్కొన్నారు.

తనను విదేశాలకు రాయబారిగా పంపేందుకుకూడా ఎటువంటి సూచనా ఉన్నట్లు తనకు తెలియదని ఆయన తెలిపారు.

రాజభవన్‌కు హిమ్రూ వస్త్రాలతో అలంకరణ

హైదరాబాద్, అక్టో 20

ప్రఖ్యాతి వహించిన హైదరాబాద్ హిమ్రూ వస్త్రాలను ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ నివాసమైన రాజభవన్ "హిమాయత్‌నగర్"లో అలంకరిందనున్నారు. గత వారంలో హిమ్రూ వస్త్రాలను సమకూర్చేయవలసిందిగా పరిశ్రమశాఖ అధికారి ఒకరు ఆర్డరుపెట్టి ఉన్నారు.

రాష్ట్రపతి నిలయంలో హిమ్రూ వస్త్రాలు వాడబడుతున్నాయి.

విద్యా సంస్థల బిల్లు ఆమోదింపబడింది. ప్రభుత్వం ప్రభుత్వంగా నల్లూరు జిల్లాలోనిఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్ళను చేపట్టదలుస్తున్నది. ఈబిల్లును ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారు.

తృతీయ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 20

అక్టోబర్ 22 వ తేదీన ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తృతీయ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలనుప్రారంభిస్తారు. విద్యా మంత్రిత్వశాఖ యువజన సంక్షేమ విభాగంవారు ఈఉత్సవాలను ఏర్పాటుచేస్తున్నారు. ఈఉత్సవాలు టాల్కాటోరా ఉద్యాన వనంలో అక్టోబరు 22వతేదీ లగాయతు, 29వ తేదీవరకు జరుగుతాయి. లలితకళలు చేతివృత్తులు' నాటకం. శాస్త్రీయ నృత్యం, గాత్రం, వాద్య సంగీతం, రేడియో, నాటిక, హిందీలో వక్తృత్వం, బృందగాన, బృంద నృత్యం మొదలైనవాటిలో పోటీలు జరుగుతాయి. దేశంలో 31 విశ్వవిద్యాలయాలకుచెందిన 1,600 మందికి పైగా విద్యార్థులు ఈఉత్సవాలలోపాల్గొంటారని తెలుస్తున్నది.

దేశంలోని యువజనులకు తగిన సాంస్కృతిక వ్యాసాంగాలకల్పించి వారి తీరిక సమయాన్ని సద్వినియోగపరచడమే ఈ ఉత్సవాల ముఖ్య లక్ష్యం.సమష్టిజీవనం, సఖీభావం అలవరచడంకోసంకూడా ఇవి ఉద్దేశింపబడ్డాయి. యువజనుల సమస్యలను పరిష్కరించే నిమిత్తం 1953లో విద్యా మంత్రిత్వశాఖలో యువజన సంక్షేమ విభాగం ఏర్పాటు చేయబడింది. ఈవిభాగం వారు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద సమగ్రమైన యువజన సంక్షేమ కార్యక్రమం ఒకదానిని రూపొందించారు. వార్షిక యువజనోత్సవాలు ఈకార్యక్రమంలో అంతర్భాగాలు.

సిటీ కళాశాల తెలుగు సాహిత్య సమితి

హైద్రాబాద్, అక్టో 20

సిటీకళాశాల తెలుగు సాహిత్య సమితి ఎన్నికలందు శ్రీ వి ప్రభాకరరావు ఉపాధ్యక్షులుగను, శ్రీ ఎం. వెంకట నారాయణ కార్యదర్శిగాను, శ్రీ ఎన్. నవీనచంద్ర సహాయ కార్యదర్శిగాను, శ్రీ ఎ. చంద్రశేఖర్, వి. రాజగోపాల్, ఈశ్వరయ్య, జి. రామకృష్ణారెడ్డి, మరియు రాజారెడ్డిగార్లు సమితి సభ్యులుగాను దామోదరనాయుడిగారు.

సెలాఖరుకు సూయజ్‌పై జెనీవా చర్చలు

కైరో, అక్టో 20

సూయజ్ సమస్యపై యీ నెల 29వ తేదీనాటికి విదేశాంగ మంత్రుల స్థాయిలో చర్చలు ప్రారంభమౌతాయి. వీటిలో ఈజిప్టు, బ్రిటన్, ఫ్రాన్సులు పాల్గొన నున్నవి.

ఈ జెనీవా సమాలోచనలకుగాను విశ్వరాజ్యసమితి కార్యదర్శి ప్రధాని డాగ్ హామర్షెల్డు కృషిచేశాడు.

భద్రతా సంఘం లో ఆంగ్లో ఫ్రెంచి తీర్మానానికి జవాబుగా ఈ జిప్టు ఏమి సూచిస్తుందో యీజెనీవా చర్చలకు ముందుగా తెలియవలసి ఉంటుందని నేడు బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్ అన్నాడు ప్రొంచి విధానంకూడా యిదేకాగలదని ఆయన భావించాడు.

ఈజిప్షియన్ అధ్యక్షుడు నాసిర్‌లో నిన్న నేడు మూడుసార్లుకలిసి సుదీర్ఘంగా చర్చించిన శ్రీ వి. కృష్ణమీనన్ నేడు న్యూఢిల్లీకి బయలుదేరారు. ఆయన సూచనలనుగురించి ప్రస్తావిస్తూ అవి అందరికీ అంగీకారయోగ్యాలు కావుగదా అనిమాత్రం అన్నారు.

మైసూరు నాయకుని ఎన్నిక

మొట్టమొదటిసారిగా ఎం.ఎల్.సిలకుఓటింగ్ హక్కు

బెంగుళూరు, అక్టో 20

మైసూరు రాష్ట్రంలో నాయకుని ఎన్నిక సందర్భంగా మొట్టమొదటిసారి ఎగువసభ సభ్యులకు కాంగ్రెస్ పైకమాండు ఓటింగ్ హక్కును ప్రసాదించింది.

ఇన్నాళ్లూ యీ హక్కు లేని ఎగువ సభఇక్కడమైసూరులోనే ఉంది.

రేపు ఇక్కడ జరిగే మైసూరు కాంగ్రెస్ శాసనసభాపార్టీ నాయకుని ఎన్నికకు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మాధవన్ హాజరై పర్యవేక్షణ ఉంటుంది. ఎన్నికలో మైసూరు రాష్ట్ర ఎం-ఎల్-సిలు, బొంబాయినుండి 6గురు, హైద్రాబాద్‌నుండి ముగ్గురు, మద్రాసునుండి ఇద్దరు, కూర్గునుండి ఒకరు సమైసూరు రాష్ట్రానికి చేరిన ఎం. ఎల్. సిలు పాల్గొంటారు.

అక్టోబరు 26 వ తేదీ బ్రహ్మాండమైన విడుదల.
ఉత్తమ చిత్రములలో యిది ఒక మణిపూస.
జో యాపిక్చర్స్
బాల సన్యాసమ్మ కథ
(తెలుగు)
తా॥ జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, బాలసరస్వతి, సూర్యకాంతం, జగ్గయ్య, చలం, రేలంగి, గుమ్మడి, కుటుంబరావు, ఛాయాదేవి, బేబి గిరిజ వగైరా.
ఒకే పర్యాయం:
రాజేశ్వర్ రాహత్ కమల్
సికింద్రాబాద్. హైద్రాబాద్. హైద్రాబాద్
మార్కండేయ వరంగల్.
(పూర్ణారిలీజ్)



చాత్తాద వైష్ణవ (సాత్తాని) సంఘం

హైదరాబాద్, అక్టో 20

పై సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ. త్రిశాతరావు గారిలా తెలుపుతున్నారు:

గత రెండు సంవత్సరముల నుండి శ్రీమాన్ నెల్లూరి రాంమూర్తి గారు పై సంఘమునకు అధ్యక్షుడుగా ఉండి శ్రీమాన్ సుదర్శనం నరసింహస్వామి కార్యదర్శిగారి సహాయముతో కొన్ని అవక-తవకలు అనగా 1. జాలినియమావళిని అచ్చువేయించుట, 2. ప్రత్యేకముగా గృహ కల్లోలాల్లో నియమావళికి విరుద్ధముగా జోక్యము కలిగించుకొనుట, 3. డబ్బు దుర్వినియోగము చేయుట, 4. కార్యవర్గ ఆమోదాంశములను అక్రమముగా మార్చుట, 5. కార్యవర్గ సభ్యత్వర్హత లేనివారిని కార్యవర్గములో సభ్యులుగా చేర్చి స్వలాభ కార్యక్రమము నెగ్గించుకొనుట, 6. కార్యవర్గ నిర్ణయాలను అమలుపరచక పోవుటయే గాక వానికి విరుద్ధముగా నడచుకొనుట, 7. శ్రీమాన్ శ్రీనివాసరావు గారు వసతి గృహ నిధిగా యిచ్చిన రూ. 500 లను కాజేయుట; 8. కేవలము వసతిగృహ లెక్కలే చూపి మహాసభ మరియు సంఘాయోక్క లెక్కలను నేటివరకు చూపకపోవుట మొదలగు కారణముల దృష్ట్యా కొందరు కార్యనిర్వాహకవర్గ సభ్యులు, అధ్యక్షులు, కార్యదర్శి గారలపై అవిశ్వాస తీర్మానమును దెచ్చిరి.

పై అంశములను చర్చించుటకు తేది 2-9-56 నాటి కార్యనిర్వాహక సభ్య సమావేశ నిర్ణయ ప్రకారం తేది 23-9-56 నాడు అత్యవసర సర్వ సభ్య సమావేశములో ప్రవేశ పెట్టుటకు అనుమతింపబడింది.

దీనికి ఆంతరంగిక పరిష్కారము సంఘ శ్రేయస్కరమని శ్రీమాన్ ఎం.ఎస్. స్వామిగారు మధ్యవర్తిగా నలహానొసగిరి. తదనుగుణంగా పైఅధ్యక్షులు, కార్యదర్శి గారు అవిశ్వాస తీర్మానందెచ్చిననభ్యులు తై) సభ్య సమితి తీర్పులకు బద్ధులమగుదుమని వ్రాతమూలకంగా హామీఇచ్చి తమ్మింది సభ్యుల చెన్నుకొనిరి.

శ్రీమాన్ రంగ రామానుజయ్యగారు, శ్రీమాన్ కాళ్ళూరి లక్ష్మీనరసింహం గారు, శ్రీమాన్ యస్. వి. దొరస్వామిగారు.

ఈ సమితి అంశములనన్నిటిని చర్చించి విమర్శించినపిదప శ్రీమాన్ నెల్లూరి రాంమూర్తిగారు అధ్యక్షపదవికి అర్హులు కారని, పదవినుండి విరమించుకొనుట అతనికి, సంఘమునకు గౌరవ ప్రయోజనకరములని ఏకగ్రీవముగా తీర్పు చేశినది. పై సమితి తీర్పు ననుసరించి శ్రీమాన్ రాంమూర్తిగారేగాక శ్రీమాన్ నరసింహస్వామి గారు కూడ వ్రాతమూలకరాజీనామాలను సంఘ అధ్యక్షులయిన శ్రీమాన్ యతిరాజానుజయ్యగారికి సమర్పించుకొనిరి. తేది 23-9-56 నాడు జరిగిన అత్యవసర సర్వ సభ్య సమావేశములో సభ్యులెల్లరు రాజీనామాలను ఏకగ్రీవముగా ఆమోదించిరి. సమావేశ అనుమతిపై రాజీనామాలను ఏకగ్రీవముగా నూతన కార్యవర్గము ఎన్నుకోబడినది.

ప్రస్తుతము రాజీనామా నొసగిన శ్రీమాన్ సుదర్శనం నరసింహస్వామి గారు (మాజీ కార్యదర్శి) అక్టోబర్ 21 తేదీనాడు సర్వ సభ్య సమావేశము జరుపు తరగతులను సంప్రదాయిస్తారని సమర్పించినారు- వీరి ఇట్టి చర్య వర్గీయుల, సభ్యుల పెడదారిన పెట్టుటయేగాక చట్టవిరుద్ధమని సంఘమునకు తీరనినష్టదాయకమని శ్రీమాన్ గారిని హెచ్చరించుచు, వర్గీయులైన సభ్యులయిన, సంఘ శ్రేయోభిలాషులైన మీరెల్లరు పై కారణాల్ దృష్ట్యా చట్టవిరుద్ధమైన పై నిర్ణయము బహిష్కరింపవలెనని కోరుచున్నాను.

స్టేన్‌లెస్ స్టీల్ వస్తువుల కొరకు
మంగళ్ అండ్ కో
సుల్తాన్ బజార్
హైదరాబాద్ - ద.
ఒక్క ఒక్క నమ్మకమైన కేంద్రము

పక్షవాతములకు
జాయిఫల జైతింధు
బదాలస్ తైలము
తీసుకోండి
బాటిలు రూ.1-12 ★ ఒకబాటిలు రూ.1-12
మందాసు 10

దుర్ముఖ సం॥ ఆశ్వయుజ బు॥ ౨. రా. 9-19 భర. సా. 5-15
శె వ. 4 57 నుండి
అక్టోబర్ 22 బు॥ తదియ సోమవారము రా. 8 0 కృత్తి సా. 4-40
ఉ. శే. వ. 6-31 వరకు.

పురుషోత్తమయోగం

గీత పురుషోత్తమ యోగమును బోధించి, కర్మమయ జీవితాన్ని పరిపూర్ణం చేస్తున్నది. సృష్టి అంతా సేవకు సాధనభూతం, ప్రభూ నీ దర్శనమైతే సేవ చేస్తూవుంటాను; అని తుకారాం అన్నాడు.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3280
1956 అక్టోబర్ 21
ఆదివారము

మన పట్టభద్రుల అజ్ఞానము

నాలుగు రోజుల క్రిందట మన పత్రికలలో ఒక వార్త ప్రకటితమైనది. ఆ వార్త ప్రకారము ఒకానొక ఉద్యోగమునకు వెళ్ళిన అభ్యర్థులు పంచశీల యేమి యను ప్రశ్నకు సరియైన సమాధానము చెప్పక తమ భావనాశక్తిచే వింత వింత ఊహలను ప్రకటించుట జరిగినది. ఈ యూహలు వారి అజ్ఞానమును స్పష్టముగా వెల్లడిచేయుచున్నవి. ఈ మధ్య యిటువంటి వార్తలు చాల యెక్కువగా వచ్చుచున్నవి. వివిధ రాష్ట్రాలలోని పబ్లిక సర్వీసు కమిషన్‌లముందు మన పట్టభద్రులు ప్రదర్శించుచున్న అజ్ఞానము చాల శోచనీయంగా నున్నది.

మన విశ్వవిద్యాలయాలలో విద్య యొక్క ప్రమాణము నానాటికి తీసికట్టుగా నున్నట్లు యీ వార్తలు ఋజువు చేయుచున్నవి. వేల సంఖ్యలో మన విశ్వవిద్యాలయాలు ప్రతి సంవత్సరము పట్టభద్రులను ఉత్పత్తి చేయుచున్నవి. మన దేశమున పట్టభద్రుల సంఖ్య యింతయని చూపించుటకు వీరు ఉపయోగపడవచ్చునేమో కాని యిటువంటి పట్టభద్రులవలన దేశమునకు ప్రయోజనము శూన్యము. వైజ్ఞానిక దారిద్ర్యముచే కృశించు యీ పట్టభద్రులవలన దేశమునకు ఉపకారముకన్న అపకారమే యెక్కువగా జరుగగలదు. ఈ పట్టభద్రులు అనేకులు ఉపాధ్యాయులుగా వెళ్ళుట జరుగుచుండును. వీరి పరిస్థితియే యిట్లుండగా యీ మహాశయులవద్ద విద్యాభ్యాసము గావించు బాలబాలికల పరిస్థితి యెట్లుండునో మనము చక్కగా తెలుసుకొనవచ్చును.

మన విశ్వవిద్యాలయాలలో విద్యాప్రమాణము పెరుగవలసిన ఆవశ్యకత అత్యంతముగా గలదు. ప్రస్తుత విద్యాప్రమాణము అభివృద్ధి పొందకపోయినచో యీవిశ్వవిద్యాలయాలు నిష్ప్రయోజనములనియే చెప్పవలెను. ప్రతి సంవత్సరము యీ విశ్వవిద్యాలయాలమీదకోట్లకొలదిడబ్బు ఖర్చుచేయుట జరుగుచున్నది పరిస్థితి యిట్లేయున్నచో యీ విశ్వవిద్యాలయములను కొంత కాలమువరకు మూసివేసినను కలుగు నష్టములేదు.

హైద్రాబాదు నగరమున మన యెదుటనేయున్న ఉస్మానియా విశ్వవిద్యాలయమున విద్యాప్రమాణము నానాటికి దిగజారిపోవుచున్నది. గడచిన నాలుగైదు సంవత్సరాలలో పరిస్థితి మరింతచెడిపోయినది. ఇది అత్యంత శోచనీయమైన విషయము. మన పట్టభద్రులలో అధిక సంఖ్యాకులకు యే భాషలోకూడ తమ అభిప్రాయాలను చక్కగా ప్రకటించుటకు శక్తి చాలకపోవుట మేమనేక సందర్భాలలో గమనించి యున్నాము. భాషల పరిస్థితి యొక్కటే కాదు. వారు కళాశాలలో పఠించిన వివిధ విషయాలను గూర్చిన విజ్ఞానముయొక్క పరిస్థితికూడ యిదేవిధముగా నున్న నిదర్శనాలెన్నియో మా దృష్టికి వచ్చినవి.

అసలు విద్యాప్రమాణము యొక్క అభివృద్ధిని గూర్చి విశ్వవిద్యాలయాధికారులు యేమాత్రము శ్రద్ధ వహించునట్లు కన్పడదు. ఈ విషయములో సెనేట్ సమావేశాలలో తీవ్ర విమర్శలు చేయబడినప్పటికిని తగినచర్య యేమియును తీసికొన్నట్లు కన్పడదు. మన విశ్వవిద్యాలయములు విద్యాప్రమాణములను పరిశీలించువాని అభివృద్ధినిగూర్చి సూచనలు గావించుటకై ఒక ప్రత్యేకసంఘమును నెలకొల్పవలసిన ఆవశ్యకతలదు.

విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ అధ్యక్షులు శ్రీ చింతామణి దేశముఖ్ గారు మన దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల పరిశీలనకై పర్యటనగావించుచున్నారు. వారు హైద్రాబాదు నగరానికికూడ రానున్నారు. వారు మన విశ్వవిద్యాలయమునను మరియు దాని అనుబంధ కళాశాలలను కొన్నింటిని స్వయంగా పరిశీలించి విద్యాప్రమాణముల పరిస్థితిని తెలుసుకొనుట అవసరము. విద్యాప్రమాణముల యొక్క పెరుగుదల మన తక్షణ సమస్య. ఆ విషయమై వెంటనే తగిన చర్య తీసుకొనబడుట అవసరము. లేకపోయినచో భావితరమునకు, దేశ అభ్యుదయమునకు తీరని నష్టము కలుగ గలదు.

నగరానికి దేశ్‌ముఖ్ దంపతుల రాక

నగరంలో నాల్గురోజులమకాం

హైద్రాబాద్, అక్టో 20

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్‌మెన్ సి-డి- దేశ్‌ముఖ్ నేడు ఇక్కడికి వచ్చారు- వీరు నగరంలో నాల్గురోజులపాటు ఉండగలరు. వీరికి విమానాశ్రయంవద్ద రాష్ట్రవిద్యామంత్రి గోపాలరావు ఎల్లోటే యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డా॥ యస్-భక్తవత్సలం స్వాగతమిచ్చారు.

ఈ సందర్భం శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ హైద్రాబాద్‌నుండి ఇక్కడికి వచ్చింది- వీరు ఇక్కడ ఉండేలోగా హైద్రాబాద్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రెండవ సంపుటాన్ని ఆవిష్కరింపగలరు- యూనివర్సిటీ అధికారులను కలువగలరు.

హైద్రాబాద్‌కు గర్వకారణం

ఇద్దరిని గవర్నర్లుగా నియమించినందుకు ప్రజల హర్షామోదాలు

హైద్రాబాద్, అక్టో 20

భారతప్రభుత్వం హైదరాబాదు నుండి ఇద్దరిని నూతనరాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించడం ఇక్కడి ప్రజలకు సంతోషాన్ని, గర్వాన్ని కలిగిస్తున్నది- ఈఇద్దరు ప్రఖ్యాత వ్యక్తులు చేసిన సేవను భారతప్రభుత్వం గుర్తించడం రాష్ట్ర ప్రజలకు హర్షదాయకం కాదని ఎవరు అనగలరు.

పశ్చిమబెంగాల్‌కు గవర్నరుగా నియమింపబడిన కుమారి పద్మజా నాయుడు పోలీసుచర్యతరువాత అల్పసంఖ్యాకులలో విశ్వాసాన్ని పెంపొందింపచేయుటకు అధికులకు తరతరాలవారు ఎదుర్కొన్న కష్టాలను కల్పించడంలోను ఎంతగానో సేవచేసినది- వీరితోపాటు చేతివనులు కుటీర పరిశ్రమల అభివృద్ధికి శ్రద్ధానక్తులనుకన్న వరచి తోడ్పడినది- హైదరాబాదు చేతివనుల బోర్డునకు తొలి అధ్యక్షురాలు వీరేకదా- భారత సాంఘిక సేవాసంస్థతోను వీరికి సంబంధం కలదు- హైద్రాబాద్‌లో వాతావరణం మారుతుండటంవల్ల ఇక్కడివారు కాశ్మీరుకు మారడానికి నిశ్చయించుకొన్నారు-

ఇక ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారినిగూర్చి వారు రాష్ట్రప్రజలకు చేసిన సేవగూర్చి ఎరుగనివారు లేరు- వీరు అల్పసంఖ్యాక ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నవారు- వీరి హయాంలో రాష్ట్రంఎంతగానో అభివృద్ధిచెందినది- ఒక్క రాజకీయరంగంలోనేకాక ఇతరశాఖలకూడా అశేష కీర్తిని ఆర్జించినవారు వీరు.

గుడివాడ తాలూకాలోని కొన్ని గ్రామాలు

రైతుల ఇబ్బందుల గూర్చి తూర్పు కృష్ణా జిల్లా కిసాన్ సమ్మేళనం అధ్యక్షుని మెమొరాండం

కర్నూలు, 20-10-56

తూర్పు కృష్ణాజిల్లా కిసాన్ సమ్మేళనం అధ్యక్షులు శ్రీ యలమంచిలి శాస్త్రిరావుగారు ఆంధ్ర రెవెన్యూ శాఖామాత్యులను; అటవీ శాఖామాత్యులను స్వయముగా కర్నూలులో వారివారి కార్యాలయాలలో తేది 13-10-56 తేదినకలిసికొని యీక్రింది హంశాలుగల ఒకమెమొరాండాన్ని సమర్పించారు.

గుడివాడ తాలూకా శిరిపింతల, నూజెల్లి రామనపూడి, రామచంద్రపురం, అగ్రహారం; గ్రామాలకుచెందిన 660 ఎకరాలలోని పైరు మునుగునీరు పోయేఓనర్లులేక నష్టపడిపోవుచున్న వనిన్నీ, అందుమూలంగా ఆ గ్రామాలకు సుమారు 2 లక్షల 60 వేల రూపాయల నష్టం వస్తోందనిన్నీ ప్రభుత్వానికినూడ రెమిషన్ రూపములో 6 వేల 6 వందల రూపాయల నష్టం వస్తోందనిన్నీ పైపట్టాలను అరికట్టాలంటే మునుగునీరు పోవుటకు నూజెల్లి రైల్వేస్టేషనువద్ద రైలుకట్టకు రైలులైను క్రొత్తగా నిర్మించ బడిన పుడు వీర్పాటు చేసిన 8 అంగుళాల తూము నం133ను తీసివేసి దాని స్థానములో ఒక విన్న 18 అంగుళాల బ్రిడ్జిని కట్టవలెననిన్నీ తూమునందరు 133 బహుచిన్న దగుటవల్ల విశాల ప్రదేశాన్నుండి పైనుంచివచ్చుచున్న నీటిని లాగలేక పోవుచున్నదనిన్నీ రైలుకట్టకు నీరు ఎగదట్టుకొన్న సందర్భాలలో రైళ్ళ రాకపోకలలో అంతరాయం కలుగ చేయుచున్నదనిన్నీ బ్రిడ్జిని కట్టుటవల్ల లూపు లైను వేయకుండానే ప్రస్తుతం వున్న లైనుమీద రైళ్ళ రాకపోకలు సాగించవచ్చు ననిన్నీ వారాలతరబడి నీరను ఆతూము లాగ లేకపోవుటవల్ల పైర్లు నీళ్లలో మునిగి పాడైపోవుచున్న వనిన్నీ ఆ మెమొరాండంలో వివరించి చెప్పిరి.

మంత్రిపర్యులు పై హంశాలకు సమాధానం చెప్పుచుమరునుపొరగ్యాలను విర్పాటుచేయుటకు ఒకప్రత్యేక శాఖను ఏర్పాటు చేసే అంశాన్ని ప్రభుత్వానికి కలదనిన్నీ యీ సంవత్సరం చాళ్ళవాకు జోనల్ పద్ధతిలో నీరు సరఫరా జేయబడుననిన్నీ వివరాలకు జిల్లాకలెక్టరుగారిని పి-డబ్ల్యు డి-అధికారులను కలిసికొని తెలిసికొనుమని సలహానిచ్చిరి. తతిమ్మా హంశాలను పరిశీలించెదమని చెప్పిరి.

వస్త్రాల ఎక్సైజు పన్నుపై రిబేటుకు గడువు

1957 మార్చివరకూ పొడుగించడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 20

అధిక వస్త్రోత్పత్తిని ప్రోత్సహించే నిమిత్తం, వస్త్రపు మిల్లులు 1956 జనవరి నుంచి ఆగస్టువరకూ పెలవరి సగటు ఉత్పత్తిని మించి ఉత్పత్తి చేసిన వస్త్రాలకు ఎక్సైజు పన్నుమీద గణనానికి ఆరుపైసలు రిబేటు యివ్వబడగలదని 1956డిసెంబరువరకూ ఉత్పత్తి అయిన వస్త్రాలన్నింటికీ అది వర్తిస్తుందనీ, భారత ప్రభుత్వం లోగడే ప్రకటించిందనీ, ఆ సౌకర్యాన్ని యిప్పుడు 1957 మార్చి ఆఖరువరకూ పొడుగించడానికి ప్రభుత్వం నిర్ణయించినదనీ కేంద్ర వాణిజ్య, వాడకందారుల పరిశ్రమల మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది.

వైజ్ఞానిక పరిశోధనల కార్యక్రమం

ప్రత్యేక సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబరు 20

రానున్న అయిదు సంవత్సరాలలోను జాతీయ సంపదను అభివృద్ధి చేయడానికి పరిశోధనలు సాగించే నిమిత్తం ప్లానింగు కమిషను నియమించిన శాస్త్రవేత్తల సంఘం తొలి సమావేశం వచ్చేనెల ప్రారంభంలో జరుగుతుంది- 'ఆసంఘంలో 29మంది వైజ్ఞానిక ప్రవీణులున్నారు- ప్లానింగు కమిషను సభ్యుడు డాక్టరు జె.సి. ఘోష్ ఆ సంఘానికి అధ్యక్షులు.

శిక్షణ పొందిన నిబ్బందికొరత, ఇంజనీరింగు తరతర సాంకేతిక శాస్త్రాలలో పరిశోధనలు మొదలైన వాటిని కూడా పరిశీలిస్తారు.

ఖర్గపూరులోని సాంకేతిక శిక్షణ కేంద్రంగాక, మరో మూడు ఉన్నత సాంకేతిక శిక్షణ సంస్థలు నెలకొల్పబడగలవు- పశ్చిమ ప్రాంతానికి బొంబాయిలో ఒక సంస్థ నెలకొల్పబడుతున్నది.

కార్మికులకు తాత్కాలిక సహాయం

నమ్మె విరమణను ఆలోచించుటనుగూర్చి మహాదేవ్ సింగ్ ప్రకటన

హైద్రాబాద్, అక్టో 20

దీపావళి మరియు ఆంధ్ర ప్రదేశ్ అవతరణ వేడుకలలో ప్రస్తుతం నమ్మె చేస్తున్న నాలుగు వేల మంది కార్మికులు తొల్లినలా చేయుటకై ప్రభుత్వము తాత్కాలికసహాయాన్ని వీరికి ఎంత ఇవ్వగలుగుతున్నదో మున్ముందుగా పరిశీలించాలని ప్రభుత్వము చేయనున్న ఆర్థిక సహాయాన్ని బట్టి నమ్మెవిరమణ ఆలోచింపబడగలదని ముజ్జార్ సంఘాధ్యక్షులు బి-యస్-మహాదేవ్‌సింగ్ గతరాత్రి పత్రికటన చేశారు-

ఇద్దరునభ్యుల చేత నిర్ణాయక కమిటీకగల అధికారాలగూర్చి ప్రభుత్వం చేసిన స్పష్టీకరణపై వీరు తాత్కాలిక సహాయాన్ని ఇవ్వడంపై సమస్య పరిష్కారానికి భంగం వాటిల్లగలదని ప్రభుత్వంవెలువరించిన అభిప్రాయంతో తాము ఏకీభవించడంలేదని మైసూరు ప్రభుత్వం ఎస్-టి-ఓ-లకు రు. 5 నుండి 20 లవరకు తాత్కాలిక సహాయాన్ని ఇచ్చి కమిటీకి వేతన నిర్ణయసమస్యనువదలినదని అన్నారు-

ఐసెన్‌హోవర్‌కు బుల్గానిన్ సందేశం

ఆణు ఆయుధ పరీక్షల నిషేధాన్ని గూర్చి

వాషింగ్టన్, అక్టో 20

సోవియట్ ప్రధాని బుల్గానిన్ యునైటెడ్ స్టేట్సు అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు ఒక సందేశాన్ని పంపినట్లు స్టేట్ డిపార్టుమెంట్ వెల్లడిచేసినది. బుల్గానిన్ పంపిన ఈసందేశం సెక్రెటరీఆఫ్ స్టేట్ జాన్‌ఫాస్టర్ డల్లెస్‌కు అందచేయబడినది.

అమెరికా రాజధానిలోని రాజకీయవర్గాలు ఈసందేశం హైడ్రోజన్ బాంబు పాటవ పరీక్షల అవసరాన్నిగూర్చి అయి ఉండవచ్చునని సోవియటుయూనియన్ యునైటెడ్ స్టేట్సు బ్రిటన్‌లతో ఎట్టి షర్తులు లేకుండా ఒప్పందాన్ని చేసుకొనుటకు సిద్ధంగా ఉన్నదని సంయుక్త రాజ్య సమితి సోవియటు ప్రతినిధి సాబులోవ్ గత మంగళవారం చేసిన ప్రకటనను ఈ సందర్భంలో పేర్కొంటున్నారు-

వాషింగ్టన్‌లోని సోవియటురాయబార కార్యాలయం ఇందలి వివరాలు వెల్లడి చేయుటకు నిరాకరించింది- బుల్గానిన్ ఇంతక్రితం సెప్టెంబర్ 11వ తేదీన మాస్కోలోని అమెరికా రాయబారి ద్వారా ఐసెన్‌హోవర్‌కు ఒక సందేశాన్ని పంపి ఉండెను. అందు సోవియటు ప్రధాని సాయుధసైన్యాల తగ్గింపు నిరాయుధీకరణ మున్నగు విషయాల ప్రస్తావించియుండెను. దానికి యు. ఎస్. ప్రభుత్వం ఎట్టి సమాధానాన్ని ఇవ్వలేదు.

యమునానది వరదలు

గత సంవత్సరం కన్నా నష్టం అధికమని పంజాబ్ ముఖ్యమంత్రి

చండీఘర్, అక్టో 20

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ ఈ తడవ యమునానది వరదల వలన పంజాబ్‌కు కలిగిన నష్టం గత సంవత్సరము కన్నా అధికమనీ 1924 నుండి యీ నది వరదలు ఇంతఅధికంగా ఎన్నడూ రాలేదనీ అన్నారు.

యమునానది వరదల వలన ప్రధానంగా కల్నాల్ గుర్‌గాం, రోహతక్, అంబాలా డివిజన్‌లకు ఎక్కువనష్టం వాటిల్లినది. మార్కండవరు కూడా బాగా పొంగి పొరలుతున్నది.

గత సంవత్సరంవలె ఈ సంవత్సరము రావి, సట్లెజ్ మున్నగునదులు నుంచెత్తుకొని రాలేదు. అమృతసర్ జిల్లాలో పంటలనష్టం గూడా సంభవించింది.

అంబాలా డివిజన్‌లో వరదల వలన పెక్కుకచ్చాఇండ్లుకూలిపోయి పశువులు, జొన్నలు, మొక్కజొన్న, బియ్యం, ప్రత్తి మున్నగు పంటలకు నష్టం కలిగినది. విత్తనాలు, తకావీ అప్పులు మున్నగునవి కావలసి ప్రభుత్వము రు- 25 లక్షలను అదనంగాఖర్చుచేసింది. ఇండ్లు కూలిపోయినవారికి గాను ప్రభుత్వం పైకప్పులుగా వేసుకొనడానికి సిక్కీలను ఉచితంగా ఇస్తున్నది. ఇందుకై రు. 5 లక్షలు ఖర్చుచేయబడినవి. నష్టపడిన రైతులకు భూమి శిస్తు మాఫీ చేయుటకు గూడా ప్రభుత్వం నిర్ణయించింది. వరద బాధితులగు రైతులకు కల్పించబడుతున్న ఇంకొకసౌకర్యం తకావీ అప్పు వసూలును వాయిదావేయుట. ఈతడవ నగదురూపంలో ప్రభుత్వం ఎవరికీ సహాయపడ దలవడంలేదు. రోడ్లు కట్టల నిర్మాణం మొదలగు పనుల అప్పగించ దలుస్తున్నది. హరిజనులకు ఇతర బీదవారికి కంబళ్ళను కొని ఇచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయలు మంజూరు చేయబడినవి. ఒక్క అంబాలా డివిజన్‌లో వరదల వలన మూడువందల చదరపుమైళ్ళ ప్రాంతం నష్టపడినది. ఇందు మూడువందల గ్రామాలు కలవు.

BROADWAY
AND COMPANY FOR
STYLISH TAILORS
BASHEERBAUGH, HYDERGUDA ROAD

కావలెను

ఆంధ్రవిద్యాలయ హైస్కూల్ కట్టెల్‌మండి హైద్రాబాద్- (ద) లో యీ క్రింది పదవులకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. బి. యెడ్ గ్రేడు:- 154-6-190- ఇ. బి. 8 1/2-275.
2. మెట్రిక్ గ్రేడు:- 54-2-56- 2 1/2- 81 పదవులు ఖాయమయినవి.

యోగ్యతలు:- మొదటి పదవికి:- బి. ఎ. లెక్కలు ప్రాధాన్యముతో శిక్షణపొందిన గ్రాడ్యుయేట్ మరియు శిక్షణలో లెక్కల బోధనావద్ధతికలిగియుండవలెను. హెచ్. ఎస్.సి, తరగతులకు బిచ్చిక లెక్కలు సామాన్య గణితము చెప్పుటలో పూర్వానుభవము గలిగినట్టి అభ్యర్థులకు ప్రాముఖ్యము ఇవ్వబడును.

రెండవ పదవికి:- లెక్కలు ప్రాధాన్యముతో బి.ఎస్.సి. కలిగి, ఫిజిక్స్ కెమిస్ట్రీ నబ్జెక్టులుగా యుండవలెను.

దరఖాస్తులు అవసరమయిన సర్టిఫికెట్లతో 27-10-56 తేదీలోపు అందచేయవలెను.

కె. మాధవరెడ్డి
జాయింట్ సెక్రెటరీ
ఆంధ్రవిద్యాలయ ఉన్నత పాఠశాల, హైద్రాబాద్-(ద)

దీపావళికి
మీకు కావలసిన వస్త్రములకు
దయచేయండి:
వి. బాలయ్య & సన్స్
కాచిగూడ, హైద్రాబాద్.
సిల్కు చీరెలు చేనేతదుస్తులు.
సూటింగులు & షర్టింగులలో
నవీన ఎన్నికలు
మరియు
స్టెన్‌లెస్ స్టీల్ ఉపకరణములు & బహుమతి వస్తువులు.
A. A.

అత్యవసరము
శ్రీ రాంకృష్ణ విలాస్ వైశ్య భోజన హోటల్ నిజాంషాహీ (ఉస్మాన్‌గంజ్ ఎదుట) లో ఇడిలి, ఉపమ, దోసె, మిఠాయి (అనేక రకముల తీపి) చాయే, కాఫీ తయ్యారుచేయు అనుభవజ్ఞులైన బ్రాహ్మణ వంట మనుష్యులు అవసరము.
అదియును గాక ఉత్తీర్ణులైన అనుభవజ్ఞులైన వంట మనుష్యులు మరియు సప్లయిచేయువారు అత్యవసరము.
పై చూయించిన వస్తువులుచేయు బ్రాహ్మణులకు ప్రాముఖ్యము ఇవ్వబడును. వేతనవిషయమై ప్రత్యక్షమున తెలుపబడును.
ఇట్లు
A. A.) చిలుప రంగయ్య గుప్త వర్కింగ్ మేనేజర్.

దీపావళికి
చేనేత చీరెలు, బ్లౌజుబట్టలు, ఇతరవస్త్రములు
నూతన రకముల నవీన స్టాకు వచ్చినది.
దయచేయండి:-
స్వదేశీ క్లాత్ స్టోర్స్
గౌలీగూడ, హైద్రాబాద్- (ద)
A. A

MASTHANA DURBAR BATHI
AWARDED GOLD MEDALS FAMOUS ALL OVER INDIA.
మస్తానా దర్బార్ బత్తి
మీ యిల్లు అంతా కాశ్మీరుల సువాసన కావాలంటే
మస్తానా దర్బార్ బత్తినే వాడండి
మీ మనస్సు ఆనందం కావాలంటే
మస్తానా దర్బార్ బత్తినే వాడండి
మైసూర్ ఏ. అగర్ బత్తి వర్క్సు సికింద్రాబాద్.

వెంకటేశ్వర్ల పోరారు

గుబ్బబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నం. 4941
(కల్దారు రేట్లు)
హైదరాబాద్, 20-10-1956

120 రేట్ల పల్లా ఒక్కంటికి

కొద్దు బియ్యం	53-0-0	54-0-0
సాంబర్లు	55-0-0	57-0-0
సాంబర్లు	61-0-0	66-0-0
మూకలు	42-0-0	44-0-0
వరంగల్ సాం॥	65-0-0	67-0-0
కందులు పెద్దవి	47-0-0	48-0-0
కందులుతిన్నవి	41-0-0	43-4-0
మినుములు	50-0-0	53-6-0
పెసలు	38-0-0	42-8-0
శెనగలు	43-0-0	48-0-0
తెల్లజొన్నలు	48-0-0	57-0-0
పచ్చజొన్నలు	41-0-0	42-8-0
మిరపకాయలు	150-0-0	235-0-0
తొడ్డుమిర్చి	150-0-0	165-0-0
పసుపు	60-0-0	72-0-0
పెసర్లు	48-0-	48-5-0
ఉల్లిగడ్డ కొత్తది	12-0-0	16-0-0
ఉల్లిగడ్డ పాతది	15-0-0	24-0-0
చింతపండు కొత్తది	40-0-0	50-0-0
తెల్లనువ్వులు	90-0-0	120-0-0
ఇలాతిలలుకచి॥ (సం॥ 1.3)		58-0-0
శోధనశక్కరి (సం॥1.3)		69-8-0
ఆముదాలు		57-8-0
పెద్దకంజివర్లు	60-0-0	62-0-0
చిన్నకంజివర్లు	55-0-0	56-0-0
ఛనగవర్లు	54-0-0	55-0-0
ఎనరవర్లు	65-0-0	68-0-0
మినువవర్లు	72-0-0	73-0-0
లంకపిండి		46-0-0
ఛనియాలు	56-4-0	60-0-0
పులవలు		25-12-0

12 రేట్ల మణుము

అల్లం	3-0-0	4-8-0
యెల్లిగడ్డ	8-0-0	9-0-0
పల్కా-నూనె		15-8-0
ఆలుగడ్డ		4-4-0

40 రేట్ల మణుము

నెయ్యి	115-0-0	130-0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన పరులు సంతవచ్చును- కొన్నంతకో పచ్చును-

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)
సోమవారం, అక్టోబరు 22

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-00 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ టి. సులోచన: వీణ 7-45 క-వా, 8-00 ఆ-వా, 8-15 హిం-వా, 8-30 వహీద్ ఖాన్: సితార్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ సంగీత్ (ఎ-రి) 12-50 మ-వా, 1-00 రాగమాలిక (రి), 1-10 కృతిమంజరి (రి), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 బి. హెచ్. క్వరేషీ, ఫుజల్ 5-40 స్థానిక ప్రకటనలు 5-45 కర్ణాటక సంగీత సారం 6-00 ఇ. వి. ఎస్. ప్రకాశం: గీతావళి 6-15 వహీద్ ఖాన్: సితార్ 6-30 గ్రామ సీమ పండుగలు, ప్రకృతి ప్రసంగము గీతావళి: ఇ. వి. ఎస్. ప్రకాశం వార్తలు, అభిప్రాయాలు బజారు ధరలు, వాతావరణము 7-00 తె-వా 7-15 గ్రామ సీమ వికాసవిధి సమీక్ష గీతావళి: ఇ. వి. ఎస్. ప్రకాశం 7-30 పంతాంగ పంచ్కరణ ప్రసంగము 7-45 జి. సులోచన: వీణ 8-15 బి. హెచ్. క్వరేషీ. ఫుజల్ 8-30 వహీద్ ఖాన్: సితార్ 8-45 నసీమ్ ఫాతిమా: గీత్ 9-00 ఆ-వా, 9-15 ఉ-వా, 9-30 శైలజా మహాబలేశ్వర్ కర్ 10-30 ప్రసార సమాప్తి.

ఆర్థిక వ్యవహారాల పరిశీలన సంఘం

రాష్ట్రాలలో పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 20

ఆర్థిక వ్యవహారాల పరిశీలన సంఘం త్వరలో వివిధ రాష్ట్రాలలోను పర్యటించనున్నది- అక్టోబర్ 21వ తేదీన బయలుదేరి- ఉత్తరాంధ్ర, పశ్చిమ బెంగాలు ఒరిస్సా హైదరాబాదు రాష్ట్రాలకు వెళ్లి రాష్ట్ర మంత్రులను, అధికారులతోను చర్చలు జరుపుతుంది.

★ వారఫలములు ★

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

21-10-1956 ఆదివారమునుంచి 27-10-56 శనివారము వరకు.

గ్రహగతి: వృషభములో కేతువు - సింహములో గురుడు, 26 వరకు శుక్రుడు-తన్యలో 26 నుంచి శుక్రుడు 27 వరకు బుధుడు-తులలో రవి - 27 నుంచి బుధుడు - వృశ్చికములో శని, రాహువులు-కుంభములోకుజుడుమేష, వృషభ, మిధున, కర్కటకములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము సుఖముతో ప్రారంభమయి ఆరోగ్యముతో అంతమవుతుంది- సంపత్ప్రదమైన కాలము- కార్యములు జయప్రదముగా జరపేరుతవి- కాని ఆరోగ్యము బాగుండదు- పొరబాటు, దుఃఖము సంభవించగలవు- 26 వరకు సుఖము 26 నుంచి క్లేశము 27 వరకు ఆభరణ ప్రాప్తి 27నుంచివ్యసనము24,25 తేదీలు మంచివి- అశ్విని-స్వాధి కారాభివృద్ధి 21 బంధుదర్శనము కాలాతిక్రమణ భోజనము 22 ఇష్టమిత్రగోష్ఠి కామచింత 26 బంధుదర్శనము జ్యోతిష విద్యాప్రసంగము ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము- భరణి - మిత్రజన సల్లాపము 22 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ ఇష్టమిత్రగోష్ఠి సాహస కర్మాచరణ 26 బంధుదర్శనము విద్వద్గోష్ఠి 27 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛా విహారము- కృత్తిక-నీచజనసంసర్గము 22 బంధుదర్శనము సత్పురుష సహవాసము ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము 27బంధుదర్శనము అన్యస్థల నివాసము ఇష్టమిత్రగోష్ఠి వినోద క్రీడాసక్తి.

వృషభం:

కృత్తిక 2,3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1,2 పా.

ఈ వారము వ్యయముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది వ్యయము ఎడతెగకుండా ఉంటుంది ధన నష్టము, దొంగలు, భయాందోళనలు సంప్రాప్తమవుతవి- ఇట్లున్నా శుభములు పరిణమించి పోతారు- 26 వరకు శుభప్రాప్తి 26 నుంచి సుఖప్రదమైనకాలము- 27 వరకు దరిద్రదశ 27 నుంచి ఆభరణప్రాప్తి- 26,27 తేదీలు మంచివి- రోహిణి - బంధుస్నేహసహాయములు 23 బంధు దర్శనము అమితాహారభక్షణము- ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము 27బంధు దర్శనము నూతన స్త్రీ సందర్శనము- మృగశిర-యత్నీకృత కార్యాలస్యము 23 బంధుదర్శనము అన్యకులజులతో కలిదయము 24 ఇష్టమిత్రగోష్ఠి అధిక వ్యయము.

మిధునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది- ఆపద, క్లేశము, విడువని వ్యయము, చిత్తచాంచల్యము సంభవించుతవి- ఇట్లున్నా 26 వరకు త్రిగుణీకృతసౌఖ్యము 26 నుంచి ఇనుమడించిన శుభము 27 వరకు ద్విగుణీకృత శుభము. 27 నుంచి దరిద్రదశ 21, 24,25 తేదీలు మంచివి- ఆర్ద్ర-రాజకీయ వ్యవహారాటంకము 24 బంధు దర్శనము భోజనమువల్ల నీరసము- ఇష్టమిత్రగోష్ఠి నీచకార్యప్రీతి- పునర్వసు రాజకీయ వ్యవహార జయము 24 బంధుదర్శనము నష్టద్రవ్యలాభం- 25 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ వివాద.

కర్కటకము:

పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము [illegible] ప్రారంభమయి సుఖాం[illegible] సుఖప్రదమైన కాలము [illegible] అవిచ్ఛిన్నముగా ఉండు[illegible] భయము, పీడ, లోకుల దృష్టిలో తేలికయగుట హాని సంప్రాప్తమవుతవి- ఇట్లున్నా 23 వరకు అదృష్టయోగము 26 నుంచి సౌఖ్యమును ఇనుమడిస్తుంది- 27 వరకు దుకారాన్యయము 27 నుంచి శుభప్రాప్తి 21,26,27 తేదీలు మంచివి- పుష్యమి-నష్టధనప్రాప్తి 21 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్త్రప్రాప్తి 25 బంధు దర్శనము దూరవార్తాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శ్రమ- ఆశ్లేష-మహాపురుషులమైత్రి 21 బంధు దర్శనము కృషి విషయమై ఆలోచన ఇష్టమిత్రగోష్ఠి చింతవార్తలను వినుట 25 బంధుదర్శనము సత్కథాశ్రవణము 26 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది- సంపత్ప్రదమైనకాలము కాని కలహములు,క్లిష్టత ఉంటూనే ఉంటవి- ఆరోగ్యము బాగుండదు- 26 వరకు కొంత కొంత స్వస్థత ఉంటుంది. 26 నుంచి అదృష్టయోగము 27 వరకు లాభము 27 నుంచివ్యయం 22,23 తేదీలు మంచివి-మఘ-నూతన కార్యనిర్మాణము 21 బంధుదర్శనము నిర్హేతుక శత్రుత్వము 22 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యవహారములో ఆలోచన 26 బంధుదర్శనము నాట్యదర్శనము ఇష్టమిత్రగోష్ఠి మృదుమధురవచార్థ భక్షణము పుబ్బ - ప్రయత్నముతో కార్యసాధనము 22 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము 26 బంధుదర్శనము వర్తక జనసమ్మేళనము 27 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ ఉత్తర-ఆకస్మిక ధనవ్యయము 22 బంధుదర్శనము రాజజనసల్లాపము, ఇష్టమిత్రగోష్ఠి మధురవచార్థభక్షణము 27 బంధుదర్శనము సంగీత నరనసల్లాపములు ఇష్టమిత్రగోష్ఠి సంచారము.

కన్య:

ఉత్తర 2, 3,4 పా.
హస్త, చిత్త, 1, 2 పా.

ఈ వారము వ్యయముతో ప్రారంభమయి ప్రమోదముతో అంతమవుతుంది- లాభప్రదమైనకాలము సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది- సంతదోగము కొనసాగుతుంది- కాని కలహము, భీతి, దుఃఖము మోపు అవుతవి- 26 వరకు ఐశ్వర్యము 26 నుంచి ఆరోగ్యము 27 వరకు నిర్బంధము 27 నుంచి ద్విగుణీకృతలాభము 24,25 తేదీలు మంచివి- హస్త-విచిత్ర వస్తులాభము 23 బంధుదర్శనము అధిక వ్యయము ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ నల్లాపము 27 బంధుదర్శనము మానసోల్లాసము చిత్త - భృత్య జనసన్నాహము 23 బంధుదర్శనము మనోదైన్యము 24ఇష్టమిత్రగోష్ఠి మందబుద్ధి.

తుల:

చిత్త 3,4 పా, స్వాతి,
విశాఖ 1, 2, 3 పా.

ఈవారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని స్థానచలన నూతనలున్నవి. కలహము ఇనుమడించిన హానికౌటిల్యము సంభవించగలవు. 26 వరకు సంతోషము. 26 నుంచి ఐశ్వర్యము. 27 వరకు అనారోగ్యము 27 నుంచి నిర్బంధము 21, 26, 27 తేదీలు మంచివి. స్వాతి-ధనవిషయమై ప్రయత్నము. 24 బంధుదర్శనము చంచలమనస్సు ఇష్టమిత్రగోష్ఠి అప్రియవార్తాశ్రవణము. విశాఖ - నాటకాదిచిత్రవిచిత్రముల యందాసక్తి. 24 బంధు దర్శనము చపలత్వము 25 ఇష్టమిత్రగోష్ఠి కఠిన సంభాషణ.

వృశ్చికం:

విశాఖ 4 వ పా, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభించి వ్యాకులత్వముతో అంతమవుతుంది. ఎడతెగనివ్యయమేకాకుండా ధననష్టము కూడా ఉంటుంది. శత్రుభయము, అపదనూచన,మానసికాందోళన సంప్రాప్తమవుతవి. 26వరకు అపమానము 26 నుంచి ఇనుమడించిన సంతోషము. 27 వరకు సంతోషము 27 నుంచి అనారోగ్యము సంభవించగలవు. 21, 22, 23 తేదీలు మంచివి. అనూరాధ - యత్నీకృత కార్యదీక్ష 21 ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్య ప్రయత్నము. 25 బంధుదర్శనము. సంఘములో గౌరవము. ఇష్టమిత్రగోష్ఠి శరీరక్లేశము. జ్యేష్ఠ - వ్యాపారాది ఉద్యోగమూలక కార్యానుకూలత. 21 బంధుదర్శనము తొందరపాటులు. ఇష్టమిత్రగోష్ఠి కార్యవికలత. 25 బంధుదర్శనము శుభవార్తాప్రసంగము. 26 ఇష్టమిత్రగోష్ఠి పీతవస్త్రధారణ.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ,
ఉత్తరాషాఢ 1 పా.

ఈవారము నష్టముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. సంతోష ప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది సంతానయోగక్షేమములు కాగుంటవి. కాని హాని - శోకము సంభవించగలవు. 26 వరకు స్త్రీ లాభము - 23 నుంచిఅవమానము 27 వరకు శత్రుజనాళము 27 నుంచి ద్విగుణీకృత సంతోషము. 22, 23, 24,25 తేదీలు మంచివి. మూలవిచిత్ర కార్యదర్శనము 21 బంధు దర్శనము ధన నిష్కర్షి. 22 ఇష్టమిత్రగోష్ఠి అన్యజనహాయాపేక్ష 26 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. ఇష్టమిత్రగోష్ఠి నిర్మల మనస్సు. పూర్వాసాఢ-రాజకీయ గోష్ఠి 22 బంధు దర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి దూరవార్తాశ్రవణము. 26 బంధు దర్శనము క్రయ విక్రయ నైపుణ్యము 27 ఇష్టమిత్ర గోష్ఠి శేషవిలాసము. ఉత్తరాషాఢ - వంచకులైన మిత్రుల వల్ల మోసము. 22 బంధు దర్శనము సుఖభోజనము ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. 27 బంధు దర్శనము నవీన కార్యప్రయత్నములు ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము లాభము ఇనుమడించి యుంటుంది. కాని వ్యయము విడువకుండా ఉంటుంది. హాని, క్లేశము సంభవించగలవు. 26 వరకు భీతి. 26 నుంచి స్త్రీ లాభము 27 వరకు విఘ్నములు 27 నుంచి శత్రుజనాళము. 26, 27 తేదీలు మంచివి. శ్రవణం- కించిద్ధనలాభము. 23 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట. ఇష్టమిత్ర గోష్ఠి ప్రయాణము 27 బంధుదర్శనముధనలాభము. ధనిష్ఠ-రాజకీయ వ్యవహారభీతి. 23 బంధు దర్శనము వృథాశ్రమ. 24 ఇష్టమిత్ర గోష్ఠి, బద్ధకము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,
పూర్వాభాద్ర 1,2,3 పా.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. ఆరోగ్యకరమైనకాలము. కాని వైరము, హాని, దరిద్రదశ, ఖేదము సంప్రాప్తమవుతవి. 26వరకు క్లేశము 26నుంచి భీతి 27 వరకు సంతోషము 27 నుంచి కార్యవిఘ్నములు. 21, 26, 27 తేదీలు మంచివి. శతభిషం - క్రయవిక్రయ మూలకధన లాభము. 24 బంధుదర్శనము చోరభీతి. ఇష్టమిత్రగోష్ఠిఅధికవ్యయము. పూర్వాభాద్ర-కల్యాణాది విభవ సందర్శనము. 24 బంధుదర్శనము ప్రయాణతొందర 25 ఇష్టమిత్రగోష్ఠిసుందవ్యవహారములు.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పా,
ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి నష్టముతో అంతమవుతుంది. కుటుంబారిష్టము దుఃఖము అనారోగ్యము, క్లేశము ఇనుమడించిన సంతాపము సంప్రాప్తమవుతవి. ఇట్లున్నా సుఖము అవిచ్ఛిన్నముగాఉంటుంది. 27 వరకు వ్యసనము 27నుంచి సంతోషము. ఉత్తరాభాద్ర - నూతన కార్యారంభము. 21 ఇష్టమిత్ర గోష్ఠి ధనవ్యయము 25 బంధు దర్శనము దేవతాభక్తి. ఇష్టమిత్ర గోష్ఠి శరీర పీడ. రేవతి - మిత్రజన సహాయము. 21 బంధుదర్శనము అధిక వ్యయము. ఇష్టమిత్రగోష్ఠి కార్యము. 25 బంధు దర్శనము ప్రయాణము. 26 ఇష్టమిత్ర గోష్ఠి, స్త్రీసల్లాపము.

ఆహార ధాన్యాల ధరల పెరుగుదల

ప్రజల ఇబ్బందులు

సికింద్రాబాదు, అక్టో 20

చిల్కలగూడ క్రింద్రబస్తి చింతబావి, మెట్టుగూడ, మైలార్ గడ్డ, నీరాఫేల్‌మండి, వారిస్సగూడ, మూసూద్ గూడ మరియు పుష్పరబస్తి వీటియందు రమారమి 50వేల జనసంఖ్య గలదు. ధాన్యాలధరలు గత అయిదారునెలలలో విపరీతంగా పెరిగిపోవడంవల్ల పేదలకూ, మధ్యతరగతి ప్రజలకూ చాలాఇబ్బందిగాఉన్నది. ఇచ్చటయందు సాధారణార్థ ధాన్యములు, పప్పులు మొదలగునవి చాలా విపరీతమైనధరలకు అమ్ముచున్నారు. కనుక పదక దుకాణాలను వెంటనే ఏర్పాటు చేయిందమని ప్రభుత్వానికి సర్దార్ తారాసింగ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

4 వ సంయుక్త వారము
ఏ. వి. యమ్. వారి
"చోరి - చోరి"

తా॥ నర్గిస్, రాజ్‌కపూర్, భగవాన్, గోప్, ప్రాణ్, జానివాకర్, రాజ్‌మెహర.
ప్రభాత్
హైద్రాబాద్.
అజంతా
సికింద్రాబాద్:
నేడు 3 ఆటలు:
3-30, 6-30, 9-30 గం॥
కర్ణాటక ఫిల్మ్స్ రిలీజ్.
Trupix

నాగరాజు కుమార్తె మరియు రావణుని కొడుకు మేఘనాథుని భార్య అయిన సులోచన గాథ.
ముక్తి ఫిల్మ్స్ వారి
"సతీ-నాగకన్య"

తారలు: నిరుపరాయ్, మన్‌హర్ దేశాయ్, ఎస్. ఎన్ త్రిపాఠి, పి. కైలాస్, మహిపాల్.
సంగీతము: ఎస్. ఎన్. త్రిపాఠి.
దర్శకత్వము: బాబూభాయ్ మిస్త్రి.
త్వరలో వచ్చుచున్నది.
దిల్‌షాద్ ???
హైద్రాబాద్. సికింద్రాబాద్.
(Trupix) శ్యామ్‌సుందర్ పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారము
మహత్తర వినోదముతో నిండిన చిత్రము.
నవకేతన్ వారి 'ఘన్‌తూఫాన్'
తారాగణం:- దేవానంద్, శీలారమణి, కుమ్ కుమ్.
దర్శకత్వము:- విజయ ఆనంద్.
సంగీతము:- ఎస్. డి. బర్మన్.
ఒకే ప్రయాయము:
అశోక్ మనోహర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix) జగత్ పిక్చర్స్ విడుదల.

5 వ వారము.
రాజ్‌కపూర్ వారి "జాగ్‌తే రహో"
నటీనటులు:-రాజ్‌కపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, పహారిసన్యాల్, నెమో, మోతిలాల్, స్మృతిబిశ్వాస్.
దిల్‌షాద్ హైద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
నేటి నుండి: మోహన్ ఔరంగాబాద్, రాజరాజేశ్వరి వరంగల్.
(Cima. మేజస్టిక్ జాల్నా. నవయుగ రిలీజ్.

4 వ మహత్తర వారము
అద్భుత ఘట్టనములు, వినోదములతో నిండిన సాంఘిక చిత్రము.
సామాన్య మానవుని జీవన్మరణ సమస్యను గురించిన గాథ.
ఆనందా వారి
'మేలుకొలుపు' ★
(తెలుగు)

తారాగణం: జమున, జి. వరలక్ష్మి, శ్రీరాం, సి. యస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, నరసింహారావు.
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు.
నేడు 3 ఆటలు: 2-30, 6-30, మరియు 9-30 గం॥
సాగర్ హైద్రాబాద్. ప్యారమౌంటు సికింద్రాబాద్.
మరియు చౌదరి, వరంగల్. మోహన్, నిజామాబాద్.
Trupix ధ్రువ్ రిలీజ్.



కుష్ఠు, బొల్లి
మేహపొడ, దద్దులకు గ్యారంటీ చికిత్స
జి.వి.రెడ్డి అండ్ కో రిజిష్టర్డ్ ఖ్యాతలాగు సలహా
"భాస్కరాశ్రమము" ఉచితం.
హెడ్ ఆఫీసు: గోపాలపురం తూ॥ గో॥ జిల్లా.
బ్రాంచి: గాంధీనగర్, బెజవాడ.

కట్ పీసులు
ధరస్వల్పము - మంచివి.
దీపావళి పండుగకు
నవీన రకములు తెప్పించబడినవి.
కోట్లు, బ్లౌజుల బిషర్టులకు ఉలెన్, సిల్క్ & నూలువి.
సరసమైన ధరలకు లభించును
ఆర్. పి. వర్మ పత్తర్‌గట్టి
(A.A.) జూబిలీపోస్టాఫీసు ఎదుట, హైదరాబాద్-

4 వ మహత్తర వారము
అద్భుత ఘట్టనములు, వినోదములతో నిండిన సాంఘిక చిత్రము.
సామాన్య మానవుని జీవన్మరణ సమస్యను గురించిన గాథ.
ఆనందా వారి
'మేలుకొలుపు' ★
(తెలుగు)

తారాగణం: జమున, జి. వరలక్ష్మి, శ్రీరాం, సి. యస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, నరసింహారావు.
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు.
నేడు 3 ఆటలు: 2-30, 6-30, మరియు 9-30 గం॥
సాగర్ హైద్రాబాద్. ప్యారమౌంటు సికింద్రాబాద్.
మరియు చౌదరి, వరంగల్. మోహన్, నిజామాబాద్.
Trupix ధ్రువ్ రిలీజ్.

డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్
నేటికి
నలుభై ఏండ్ల వెనుక
హైద్రాబాద్ రాష్ట్రములో
ఏకండ్ల పరీక్షకుడు?
ఏకండ్ల అద్దములు చేయువాడు?
ఏ కార్మాగారము ఉండెను?

మరియు కండ్ల అద్దముల పరిశ్రమకును, నేత్రపరీక్షకును హైద్రాబాద్‌లో పునాది ఎవరు వేశారో మీకు బాగా తెలియును.

నేడు కూడా
కీ॥ శే॥ డాక్టర్
హెచ్. ఎం. సుల్తాన్
డి. ఒ. (కలకత్తా) వైద్యుడు,
కండ్లపరీక్షలు, కండ్ల జోళ్ళు
సిద్ధముచేయువారి
కుమారుడు
డా॥ఎస్.ఎం.లుఖ్మాన్
కండ్ల పరీక్షకులు, అద్దముల తయారుచేయువారు (ప్రత్యేక) సుమారు 22 సంవత్సరాల నుండి హైద్రాబాదు నగరములోను, జిల్లాలలోను ప్రజాసేవ చేయుచున్న విషయము అధికారులు ప్రజలు ఒప్పుకున్నారు. మీరు కూడా డాక్టరుగారితో క్రింద పేర్కొనబడిన చిరునామాపై సలహా తీసికోండి.
పత్తా:- మేనేజరు షోరూం,
మరియు కాగ్జానా-
జనతా ఆప్టీషియన్
కండ్ల పరీక్షకులు, ప్రత్యేక అద్దముల కట్టువారు న్యూ వసంతవిహార్ లాడ్జ్ ఎదుట నిజాంషాహీ రోడ్డు, హైద్రాబాదు.

8 వ సంయుక్త వారము.
మోహన్ సేగల్
వారి
'స్యాడిల్లా'



లిబర్టీ
హైద్రాబాద్.
రాయల్
హైద్రాబాద్.
నేడు 3 ఆటలు:
3-30, 6-30, 9-30 Ko॥

అఖిలాంధ్ర సాహిత్య పంచత్తు

ఉద్యమప్రారంభ వివరాలు

దేవగుప్తాపు విశ్వేశ్వరరావు
(కార్యదర్శి, సన్నాహసంఘం, అఖిలాంధ్ర సాహిత్యపరిషత్)

అఖిలాంధ్ర పరిషత్తు నిర్మాణం గూర్చి నేడు యావదాంధ్రం లోనూ ఇంతకు ఉత్సాహం కనబడడం చాలా దాపరం. దాని స్వరూపకార్యకలాపాదులనూర్చి కూడా ఇంతకు ఆలోచనా, తర్జనభర్జనలు జరగడం శుభస్వాత్కార్యక్రమానికి చాలా సహాయకారి. నిజానికి ఈ సంస్థ ఇప్పటికి ఎంత కాలం క్రిందటనో స్థాపింపబడి ఈ పాటికి ఉభయప్రాంతాల సాహితీపరులు, అభిమానుల ఉత్సాహ కృషితో స్థిరపడి ఉపయోగమైన పని కొంత ఈపరికే జరిగి ఉండవలసినది- భారతదేశంలోని 14 భాషాప్రాంతంలోనూ, ఏకైక ప్రాతినిధ్యసంస్థ లేనిది మన ఆంధ్రావని ఒక్కటే మాత్రమేఅని చెబితే ఇందులో అతిశయోక్తి లేదు. ఐతే ఆంధ్రుల మనస్తత్వమును ఎరిగున్నవారు. ముఖ్య విషయాలలో ఆశ్రద్ధ, బద్ధకనాయకత్వమూ, ఆధారంలేని ఆపోహలు వారిఅభివృద్ధిని అన్నిరంగాలలోనూ అడ్డుతూన్నదని ఒప్పుకోతప్పదు. ఇతరవిషయాలలో ఎంతో ఈసాహిత్యరంగంలోనూ అంతే ఐతే, విశాలాంధ్రావతరణం జరుగుతున్న ఈ శుభసమయంలో, ఈపరిషత్ స్థాపనగూర్చిన ఉత్సాహం అపోహలూలేని ఆలోచనతో కలిసి దూరాలోచనగల పెద్దలనాయకత్వంలో స్వరూపం పొంది మనకు కార్యసిద్ధి సకాలంలో ఇంకైనా జరిగితే మనంధన్యులం.

అయితే ఈపరిషత్ స్థాపన కృషి ప్రప్రథమంగా ఎవరెక్కడ ప్రారంభించారో అన్న వివాదమొకటి బయలుదేరుతున్నట్లు పత్రికలద్వారా తెలుస్తున్నది. -తెలంగాణా రచయితల సంఘం ద్వితీయవార్షికోత్సవ సభల వార్తలు, తీర్మానాలు చదివిన తరువాతనే- ఆసభలకు సన్నెహపరా అభ్యర్థించలేదు; 20 మందిని సర్వులనుంచి పిలిచినారట. ఇటీవల ఈ విషయంలో సందేహానికి డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారి 'ఉగాదిగోష్ఠి'ముఖ్యకారణం- పిమ్మట నే తెలంగాణారచయితల ప్రయత్నాలు. 'ప్రవంతి' సంపాదకీయాలు చాలా ప్రబోధం కలిగించినవి- గోలకొండపత్రిక, సంపాదకీయం పూర్వకృషిని బాగాపేర్కొని అయిన ప్రతిపాదనలను చేసినది. గాన్నవానికి, మేము మా ప్రతినిధులను 1953 అక్టోబర్‌లో తెలంగాణా పంపగా అచ్చటి సాహితీపరులు మా సభల-కృషికి సంపూర్ణ ఆమోదాన్ని చూపుతూ పూర్తిసహకారాన్ని వాగ్దానంచేశారు- తెలంగాణాలో ఉత్సాహానికి ఇదే ప్రథమదశ-

ఈమధ్య ఆంధ్రప్రభలో ప్రచురింపబడిన శ్రీ 'ముద్దసాని' వ్యాసంలో నాపేరూ, కృషిప్రస్థావింపబడడం- సమగ్రంగా కాకపోయినా- చాలా సమంజసంగానే ఉన్నది. అందుచేత ఈకృషి ఆంధ్రలో ప్రారంభించిన ప్రప్రథమ కార్యకర్తగా పూర్తి ప్రారంభవివరాలు ఆంధ్ర మహాజనుల ఎదుట ఉంచవలసినబాధ్యత ఉన్నది. కనుక ఈప్రకటన చేస్తున్నాను. తెలంగాణా సాహిత్యసభల పిమ్మట ఉభయప్రాంతాల పత్రికలద్వారా ఎవరెవరేయే వివాదాలూ చర్చలూ ప్రారంభించారో నాకు తెలియనిస్థితిలోనే నేనిది ప్రకటిస్తున్నది- ఇటీవల కొన్నివారాల విషయాలు తెలియకపోయినా, 1948-54 ల మధ్య జరిగినకృషికి పూర్తిబాధ్యతగల నేను అవిషయాలు వివరంగా వ్రాయడానికి చాలుదును- అందుచేతనే సహృదయులైన ఆంధ్రమహాజనులఎదుట ఈ ఉద్యమకృషి ప్రారంభ వివరాలు నివేదిస్తున్నాను.

మొట్టమొదట ఈసందర్భములోని ప్రతిపాదనా, తీర్మానమూ మా విశాఖజిల్లా బోడవరంలో 1948 సం॥ మార్చి (శివరాత్రి)2వ వారంలో మేము జరిపిన విప్లవరోజుల సాహిత్య సభలలో అకస్మాత్తుగా జరిగినది. ఆ దినం మిత్రులు శ్రీ శ్రీవాత్సవ ఉపన్యాసపీఠికపై, అధ్యక్షులు కీ॥ శే॥ పంచాన్నుల అనానారాయణశాస్త్రి గారు బలవత్తరంగా దేశంలోని సుమారు 50 మంది సాహిత్యవేత్తల సమక్షంలో అది ఆమోదింపబడినది- అంతకుముందే మా సంకల్పానికి బలంగా శ్రీ బి-వి. సింగరాచార్య 1947 ఫిబ్రవరి 'ఆంధ్రపత్రి'లో 'భారతీయసాహిత్య పరిషత్తు- ఆంధ్రశాఖ' అనేశీర్షికతో వ్యాసం, సంపాదకీయ బలంతో, ప్రచురించారు- తదుపరి శ్రీ వర్షుల వెంకటేశ్వరులు(జయతురం) 'త్రివింగ'లో (జూన్)48 అఖిలాంధ్ర పరిషత్తునూర్చి ఒక వ్యాసం మాకు బలంగా వ్రాశారు- పిమ్మట మిత్రులు ఆచార్య శ్రీ నిడదవోలు వెంకటరావుగారు ఆంధ్రపరిషత్తునూర్చిన ప్రణాళిక (మ్యూనిస్టో) 'విజయ' అనే దినపత్రికలో ప్రకటించారు. నా పోరాటాన్ని బలపరచి శ్రీ శివశంకరశాస్త్రి గారు గుంటూరులో 1949 ఉగాదినాడు ఎ. సి. కాలేజి ఆవరణలో 'అఖిలాంధ్ర సాహిత్య పరిషత్' స్థాపనను ప్రకటిస్తూ పారితోషికోత్సవము అప్పటికి ఆంధ్రదేశ సంచారంలో ఉన్న ప్రఖ్యాత హిందీ నాటకకర్త, కాంగ్రెస్ నాయకుడూ అయిన శ్రీ సేఠ్ గోవిందదాస్ గారిచే చేయించారు. కాని, ఎలాగైతేనేమి, ఈసంస్థ ఏమీ పనిచేయలేదు!

1952లో నేనూ శ్రీ సర్దార్ పణిక్కర్ గారు మద్రాసులో ప్రతిపాదించిన దక్షిణభారత సాహిత్య పరిషత్ స్థాపనగూర్చిన సన్నాహసంఘంలోనిలల కృషి పిమ్మట ఈ బహుశీఘ్రం తీసుకు పరిషత్తుకు ముఖ్యాంగమయిన ఆంధ్రపరిషత్తు నిర్మాణ కృషికి, హైదరాబాదు తీర్మానాను సారం (27-12-52) ఆ కృషి అప్పటికి ఆంధ్రకు బయలు దేరినాను- కాబట్టి, 4-1-53న అలంపురం సభల వారికి విజ్ఞప్తి పూర్వకంగా 'ఇండియా రిపబ్లిక్', దినపత్రికలో ఆంధ్రపరిషత్తునూర్చి విజ్ఞప్తి చేశాను. శ్రీసోమశేఖర శర్మగారు నాచిన్నప్పాన్ని పురస్కరించుకొని అలంపురం సభల నాటికి 'ఆంధ్రపత్రిక' లోను (13-1 53) మిత్రులు శ్రీ డి- వి. సుబ్బారావుశాస్త్రి (కర్నూలు)గారు 'ఆంధ్రప్రభ' లోనూ వ్యాసాలు వ్రాశారు. అలంపురం సభలకు నేనుహాజరు కాలేకపోయాను. ఆసభలలో పరిషత్తునుగూర్చిన ప్రతిపాదన చర్య తీసుకొన బడలేదు. ఇది చాలా మందికి ఆశాభంగాన్ని కలిగించినది. ఈవిధంగా ఒక మహదవకాశం జారిపోయినది, ఇక మిగిలినది మా కర్తవ్యం.

అందుచేతనే, నేను ఏలూరులో 12-4-53న శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావుగారు అధ్యక్షులుగా, నేను కార్యదర్శిగా, ఒక సన్నాహ సంఘమును ఏర్పాటుచేసి కృషి ప్రారంభించాము- దేశములో ఆ మిగతా ఏడాదిఅంతా పెద్ద ఎత్తున ప్రచారమూ, పరిశోధనమూ ఈ కమిటీ ద్వారా చేశాం. చాలా వ్యయప్రయాసల కు లోనయి చాలా శక్తికి మించిన పనిచేసినాము. మాలో ఇద్దరను కర్నూలు ఆంధ్రరాష్ట్రావతరణ సమయానికి, పిమ్మట హైద్రాబాదు పరిషత్తు వారినికలిసి సహకారాన్ని అభ్యర్థించడానికి పంపినాము. నేను విశాఖ, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలు సంచారంచేశాను. 30-11-53 విజయవాడ కేంద్రంలో ఒక రేడియో సమ్మేళనం కూడా పరిషత్తునూర్చి ఏర్పాటయినది. ఈ 9 సంవత్సరములలోనూ అప్పుడు జరిగిన కృషి చాలా ప్రాముఖ్యమయినది. ఆ జాబితాలో ఏర్పడిన ఆహ్వాన సంఘానికి శ్రీయువకులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు(పిఠాపుర) అధ్యక్షులు వీరు- కవి కులాలంకార శ్రీ జువ్వాడి లక్ష్మణయ్యగారు (ఎం. ఎల్. ఏ- పెనుగొండ) మార్కృషికి అమూల్యమయిన సహాయం చేశారు. సుమారు 8 నెలలు కృషిచేసి మహాసభలు జరగకుండానే అప్పటి విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు ప్రభుత్వం తరపున (ఆంధ్రా ఎకాడమీని' నిర్మిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని (18-3-54) పురస్కరించుకొని మార్చినెలాఖరున ఈ ఆహ్వాన సంఘాన్ని ఎత్తివేశాము. కాని, మొదట ఏర్పాటుచేసిన సన్నాహ సంఘం ఇంకా పనిచేస్తున్నది. 26-1-54 తేదీన కాకినాడ సాహిత్య పరిషత్సభలలో అప్పటి ఆర్థిక మంత్రి) శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అఖిలాంధ్ర పరిషత్తునూర్చి ప్రకటించారు కూడాను. అయితే, పిమ్మట విద్యామంత్రిగా రెండుదేశాలో 3-8-54 న కర్నూలులో ఈపరిషత్తు స్థాపన విషయం చర్చించారని ప్రకటించారు- కర్నూలులోని ఆంధ్ర ప్రభుత్వం అప్పటినుంచి ఇప్పటివరకూ తిరిగి పరిషత్తునూర్చి దళదళాలు వ్రాకటించినా ఏమిచేయలేదు! ఏలూరులో సభలు తిరిగి పెడదామనుకున్నా ఇంతవరకూ అది సాధ్యపడలేదు! ఇంతలో, తెలంగాణానుంచి ఇటీవలి ఈ ప్రతిధ్వని!

కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు మా కృషికి సహాయకారిగానే 1953లో ఆంధ్రపత్రికలలోచాలా వ్రాకటనలూ, వ్యాసాలూ వ్రాసురించారు. నేటికీ ఆయన కృషినిగూర్చి ఉత్సాహంగానే ఉన్నారు. ఇటీవల మిత్రులు శ్రీ సాధు వరదరాజం పంతులు, కాపర్తి సత్యనారాయణగార్ల వ్యాసాలూ పత్రికలలోని సంపాదకీయాలూ కూడా చాలా ఉత్సాహాన్ని కలుగచేసినవి. 1948 నుంచి నేటివరకూ ఈ పరిషత్ కృషిగూర్చి ఎంతో కొంత సంవత్సరం ఉన్న ప్రతివారికీ ఈ ప్రయత్నం యొక్క పుట్టుపూర్వోత్తరాలు తెలుసు. అంతేగాని, 1949 సెప్టెంబర్‌లో హైదరాబాదులో జరిగిన శ్రీదళ్ళపల్లి వారి సన్నాహసభలో ఈ విషయమే ప్రస్తావనకే రాలేదు- యావదాంధ్రంనుంచీ చాలామంది కవులూ పండితులూ పబ్బ పొల్గొన్న ఆ సభలలో ఈవిషయం రాకపోవడం వలన, ఒక సువర్ణావకాశం చేయి జార విడవడం అయినది. ఉద్దేశము కార్యనిర్వాహకులకు ఉండి ఉండవచ్చును. వారిలో ఒకరు మద్రాసునుంచి ఆ మందు వేసంగిలో ఈసభలలో పరిషత్తు విషయం తేలుస్తామని, నాకు వ్రాశారు కూడాను అయినాఅది శ్రద్ధ చేయబడలేదు. ఈ ఆస్థానకవి సన్నాహసభల నిర్వాహకులకు అంతకుముందు మా చొరవవరం సభలలో జరిగిన తీర్మానవివరాలు బాగా తెలుసును- అయినా వారేమీ చేయలేదు!

ఎలాగయినా ఈపరిషత్ నిర్మాణ విషయం చాలా జటిలమైన సమస్యా-బాధ్యతగల వారు తొందరపడి ఏదర్యాతీసుకోవడంయుక్తంకాదు. మా ప్రారంభ కృషివలన ఈ రంగంలో కొంత గ్రంథం జరిగినది. దేశం మొత్తంమీద మాలో ఈ కృషిలో సహకరించిన మిత్రులూ, సహకృషికులూ ఉన్నారు. ఈ కార్యక్రమంగూర్చి చాలా ఆలోచనలూ, సూచనలూ పత్రికా ముఖంగానూ మాకమిటీలద్వారానూ అందచేయబడినాయి. దేశములోని ఇతర ప్రాంతీయ పరిషత్తుల నిర్మాణ కార్యక్రమాలవిధానం చక్కగా పరిశీలించవలసిఉన్నది- ముఖ్యంగా, కర్ణాటక, ఉత్కళ రాష్ట్రాలలోని పరిషత్తుల స్వరూప నిర్మాణాలు మనకు మేలు బంతిగా ఉండగలవు. కేంద్ర భారతీయ పరిషత్ నిర్మాణం గూర్చి కృషి చేసిన మేమూ, మా మిత్రబృందమూ, దక్షిణభారత పరిషత్తు నిర్మాణంలోబహుప్రాంతీయ పరిషత్తుగా తలపెట్టి అందుకు ముఖ్యాంగమయిన (అనగా దక్షిణాది 4భాషాప్రాంతాలలోనూ) అఖిలాంధ్ర పరిషత్తును స్థాపించిన పిమ్మట బెజవాడలో ద. భా. పరిషత్తును స్థాపించాలని కార్యక్రమం నిర్వాహణ చేశాము. తదనుగుణంగానే ఈ ద. భా. పరిషత్తును మద్రాసులో రాబోవు ఎన్నికల పిదప దేశములో స్థిమిత వాతావరణం ఏర్పడిన పిమ్మట స్థాపింపబడనున్నారు. ఈ పైసంగతుల దృష్ట్యానే ముందు స్థాపింపబడనున్న అఖిలాంధ్రపరిషత్తు-జరగవలసి స్థాపనఉన్నది. వాస్తవానికి, కేంద్ర సాహిత్య అకాడమీవారు విశాలాంధ్రలో మన పరిషత్తు నిర్మాణంగూర్చి ఎదురుచూస్తున్నారు. అంతకుముందు అనే 22-10-52 న యూనియన్ విద్యాశాఖవారు ఈ ప్రాంతీయ పరిషత్తులు (కేంద్రీ పరిషత్తుక పునాదిగా ఉపాంగాలగా) నిర్మించేవిషయంలో సానుకూలత ఆమోదిస్తూ ఒక డి. ఓ. సు కాకుండాపోవారు కూడా. ఈ పూర్వాపర సందర్భాలు ఆలోచించి మనం ముందు తీసుకొనవలసినదర్యతీసుకొనవలెను- ఈలోగా అవసరమయిన సమాలోచనలు జరిపి, ఈ సంస్థ నిర్మాణ కార్యక్రమం తా, ఎన్నికయిలయిన పిమ్మట ఏర్పడే స్థిమిత వాతావరణం లోనే జరపడం యుక్తం. రాబోవు హేవళంబి ఉగాదినాటికి సుస్థిర విశాలాంధ్ర (ఆంధ్రప్రదేశ్) నూతన ప్రభుత్వం ఏర్పడగలదుకదా. ఆ పిమ్మట మనం అవసరమయిన చర్యలు క్రమంగా తీసుకోవడం చాలాయుక్తం.

ముందు ఏర్పడనున్న పరిషత్తు ప్రభుత్వంచేత నిర్వహింప బడడము ఎంతమాత్రమూ వాంఛనీయములు కాదు, అందువలన కలిగే అనర్థము అందరకూ తెలిసినదే. దేశములోని సాహిత్యసంస్థలప్రతినిధులూ, ప్రముఖులూ అభిమానులూ మా దేశమైక్రమంగా ఒకప్రణాళికను రూపొందించి దేశం ఎదుటనూ. సమాంధ్ర ప్రదేశ ప్రభుత్వంముందూ పెడితే అవసరమయిన గౌరవమూ ధనసహాయమూ కలుగగలదు. మిగతా కార్యనిర్వహణమంతా సాహితీపరుల యందే సహజంగా ఉంటుంది. ఎన్నికలకాలపరిస్థితులలో, వాటి అర్హతల నేమిటో నిర్ణయించబడాలి. సాహిత్యంలోని నేటిప్రత్యేక పరిస్థితులు, సమన్వయలక్ష్యాలు, పరిషత్ నిర్మాణ కార్యక్రమాల వివరాలు రూపొందించాలి పరిషత్తు కేంద్రం రాష్ట్ర రాజధానిలో ఉండడం మంచిదికాదు. సంస్థయొక్క ప్రాతినిధ్యాధికార స్వరూపాలను బట్టి, జనరంజకతను బట్టి ప్రభుత్వమూ ప్రజలూ పూర్తి ధనసహాయం కలుగచేస్తారు. ఈ విషయంలో వ్యాయంగా ఎటు ఇబ్బంది ఉండకూడదు. కేంద్రసాహిత్య పరిషత్తు తోనూ, తోడి ప్రాంతాలపరిషత్తులతోనూ విశ్వవిద్యాలయాలతోనూ ఉండగల సంబంధ వివరాలు నిష్కర్షగా తేలాలి. ఇవన్నీ బాధ్యతగల సభ-కమిటీలు అందుకు సంబంధించిన పై ప్రాంతాల సంస్థల వ్యక్తులతో సలహాదేసి నిర్ణయించాలి. ఒరిస్సాలో వారి ప్రాంతీయ పరిషత్తు నిర్మాణం, ప్రభుత్వం ఉత్కళ విశ్వవిద్యాలయంకు అప్పజెప్పగా వారి ప్రణాళిక ఈ మధ్యనే రూపొందినదని విన్నాను. ఈ ప్రతి ఒకటి నాకందగానే పరిశీలించి ముఖ్యంగా పరిశీలిస్తున్నాను.

ఈ పరిషత్ నిర్మాణానికి విశాలాంధ్రలోని అన్ని ప్రాంతాల వర్గాల వారూ ఏకోన్ముఖంగా కృషిచేయడం యుక్తం. ఒకేవిషయమై ఒకప్రాంతములో అందరూకలిసి నిర్మాణ కృషి చేయడం ఆదర్శప్రాయమైనదికాదు. అంతేగాని లేనిపోనిఆపోహలు, ఈర్ష్యలు, పత్రికలలో వివాదాలకు దారితీసే ప్రకటనలు ఎవరూ చేయరాదు. ఈవ్యాసంలోనివిషయాలు సత్యమూ, సమగ్రమూ అయినవి ఆంధ్రమహాజనుల ఎదుట పెడుతున్నాను. యీ యావద్విషయములనూ మా సన్నాహ సంఘం శ్రద్ధగా ఆలోచిస్తున్నది. మిత్రులు శ్రీ జువ్వాడి లక్ష్మణ్య, తుమ్మలపల్లి సత్యనారాయణగార్లూ, వాఙ్మయాధ్యక్షుడు శ్రీ పట్ల మూడి గోపాలకృష్ణయ్యగారు, మాతో ఈ కృషిలో చేరి సహకారస్థల వ్యక్తులన్నూ సహకారాలతో ఎన్నికల పిమ్మట స్థిమిత వాతావరణంలోముఖ్య వర్గాలు తీసుకోడానికి ఉద్యుక్తులుగా ఉన్నారు. ఈలోగా సహృదయులు తమసలహాలూ, సూచనలూ మాకు అందించిన యెడల చాలా ఉపయోగకరంగా ఉండును. సకాలంలో తీసుకోవలసిన చర్చగూర్చి సమాలోచనలు గూర్చిన యీసద్వ్యయ ప్రయాసలకు మేమూ సంసిద్ధులముగానే ఉన్నాం. అయితే ఈఆశయసిద్ధికి దేశమొత్తం మీద ఒకటిని మించిన ప్రయత్నము ఉండకూడదుకదా! బహుసాయకత్వం కాక విశాలాంధ్ర ప్రయత్నం ఆశయసిద్ధికి దారితీయగలదు. రాబోవు విశాలాంధ్ర భావిభాగ్యోదయాన్ని పరిరక్షించే కృషికులు ఈసమన్వయమన్న కోణాలనుంచీ ఆలోచించి మరికార్యాచరణకు పూనుకొందురు గాకయని విశ్వసిస్తున్నాను.

శ్రీ రామకృష్ణరావు గారికి అభినందనలు

కేరళ గవర్నర్‌గా నియుక్తులైనందులకు

హైద్రాబాద్, అక్టో 19

రాజా బహద్దర్ వెంకట రామారెడ్డి కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు నేడు శ్రీ మాడపాటి హనుమంతరావుగారి అధ్యక్షతన సమావేశమై హైద్రాబాద్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు కేరళ గవర్నర్‌గా నియమింపబడినందుకు తమహర్షాన్ని వెల్లడిస్తూ ఒక తీర్మానాన్ని చేశారు. అందు రాజా బహద్దర్ వెంకట రామారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు భారత ప్రభుత్వము రాష్ట్ర ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారిని కేరళకు గవర్నర్‌గా నియమించినందు వెలువడిన ప్రకటనను చూచి చాలా ఆనందభరితులైనట్లు తెలుపబడినది. రామకృష్ణరావుగారు యీ నూతన బాధ్యతను సంతోషప్రదంగా ఉపయోగకరంగా నిర్వహించుగాకయని కోరబడింది.

ఈజిప్టు విదేశాంగ మంత్రి కైరో ప్రయాణం

భద్రతామండలి చర్చలు ఉపయోగకరంగా పరిణమించాయని వివరణ

న్యూయార్క్, అక్టో 20

ఈజిప్టు విదేశాంగమంత్రి మహమద్ ఫవుజి నిన్న న్యూయార్కునుండి కైరోకు బయలుదేరారు. ఈతను ప్రయాణమయ్యే ముందు నూయజ్ సమస్యను విజయవంతంగా పరిష్కరించడంలో ఈజిప్టుప్రభుత్వం పీలయినంతవరకు కృషిచేయగలగలదని అన్నారు.

నూయజ్ కాలువపై భద్రతామండలిలో జరిగినచర్చకు ఫౌజి తమదేశ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించాడు-

భద్రతామండలి ఈసమస్యపై జరిపిన చర్చనుగూర్చి అతనిఅభిప్రాయాన్ని అడుగగా ఈసమస్య వాస్తవికస్థితిగతులపై కొంతఉపయోగకరమయిన కరిశీలనను జరిపినదని అన్నారు. భద్రతామండలి ఏకగ్రీవంగా ఆమోదించిన ఆరుసూత్రాలపై వారిని తమప్రభుత్వం ఈవరకే సూత్రప్రాయంగా అంగీకరించి ఉండెనని ఇందు కాలువను రాజకీయాలకుఅతీతంగాఉంచాలనేఅంశం స్పష్టంగా చేర్చడమయినదని వివరించారు.

గోనందర్శన వారోత్సవాలు

3 నవంబర్ నుండి 10వ తేదీవరకు

న్యూఢిల్లీ, అక్టో 20

పశువుల సంక్షేమపోషణ, పశుసంపద అభివృద్ధిగురించి దేశం అంతటా ఒక వారం రోజులపాటు గోనందర్శన వారోత్సవాల పేరిట ప్రచారోద్యమం నిర్వహించబడుతుంది. ఈ గోనందర్శన వారోత్సవాలు నవంబరు 3వ తేదీన గోవర్ధనపూజతో ప్రారంభమౌతాయి- నవంబరు 10వ తేదీన అవగా గోపాష్టమిరోజున సమాప్తమవుతాయి-

మేలుజాతిపశుసంపదను అభివృద్ధి చేయవలసినఆవశ్యకతనుగూర్చి ప్రదర్శనలు, పోస్టర్లు, కరపత్రాలు, సినిమాస్లయిడ్లు రేడియో ప్రసంగాల ద్వారా బహుముఖంగా ప్రచారం సాగుతుంది- ఈ గోనందర్శన వారోత్సవాల సందర్భంలో వివిధరాష్ట్రాలలో ఆబోతులు పంపకంచేయబడుతాయి- జాతిరకం ఆబోతులకుబుద్ధగొట్టడం, ఎత్తుపడ్డజంతువులను అరణ్యప్రాంతాలలోను గోసదనాలకు తోలడం, మేలిరకం పశుగ్రాసపు విత్తనాలుపంపకంచేయడం, వ్యాధులుసోకకుండా టీకాలు చేయడం, పశుపోషణ పెంపకంగురించి ప్రచారంసాగించడం, ఈవారంలోసాగించే మరికొన్ని ముఖ్య కార్యక్రమాలు-

5 వ తరగతి ప్రారంభోత్సవం

రఘునాథపురం, అక్టోబరు 19

శా॥ భువనగిరి రఘునాథపుర గ్రామ కేంద్ర ప్రాథమిక పాఠశాలలో శ్రీయుత గౌరవనీయ సి. మల్లారెడ్డి సహాయ విద్యాశాఖాధికారి చే 5 వ తరగతి ప్రారంభోత్సవం 9 వ తేదీన జరుపబడెను.

పాఠశాల విషయమై హెడ్‌మాస్టరగు పద్మారెడ్డిగారు మరియుఉపాధ్యాయ బృందము గ్రామప్రముఖులు ఎంతయో కృషిసల్పిరి.

స్కూలు సహాయార్థమై రేడియో కదితర వస్తువులు తెప్పుటకై "నేటి న్యాయం" అను నాటక ప్రదర్శనము ఉపాధ్యాయ బృందముచే జరుపబడెను.

"లంబాడి పిల్లవాడను" జాలమ్మ నృత్యము చేసెను.

పెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజార్
టెలిఫోన్ నం.4890.
హైద్రాబాదు, అక్టోబర్ 20

బంగారం	103 8-0
ఆభరణపు	104-0-0
నవరసు	68-0-0
పెండి 100 తు॥	172-8-0
బిల్లర	1-12-0

పోస్టు అండ్ టెలిగ్రాఫ్ వార్షిక ఆటల పోటీలు

హైద్రాబాద్, అక్టోబర్ 20

అఖిలభారత పోస్టు అండ్ టెలిగ్రాఫ్ వార్షిక ఆటలపోటీలు ఈ సంవత్సరం హైద్రాబాద్‌లో డిసెంబర్ 27 నుండి ప్రారంభం కాగలవు- కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి వీటికి ప్రారంభోత్సవం చేస్తారు- ఇవి యూనివర్సిటీ మైదానంలో జరుగుతవి- భారతదేశపు వివిధ ప్రాంతాలనుండి దాదాపు 400మంది ఆటగాండ్రు ఇందు పాల్గొంటారని తలపడుచున్నది.

ముఖ్యమంత్రికి అభినందనలు

హైద్రాబాద్, అక్టో 20

ముఖ్యమంత్రి రామకృష్ణారావు గారు కేరళ గవర్నర్‌గా నియమితులయినందుకు స్వామి రామానందతీర్థ తమ అభినందనల అందచేశారు. వీరు రామకృష్ణారావుగారికి వ్రాసిన లేఖలో ముఖ్యమంత్రిగా హైద్రాబాద్ రాష్ట్రానికి మీరు చేసినసేవ ప్రశంసనీయమని, ఈ నూతనపదవిని విజయవంతంగా నిర్వహించాలని కాంక్షించారు.

కార్మిక సమ్మె

ప్రభుత్వవైఖరికి అసమ్మతి

హైదరాబాదు, అక్టో 20

అఖిల హైద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అనుబంధంగా గల అఖిల హైద్రాబాద్ రోడ్ వర్కర్ల యూనియన్ మొన్న ఒక ఊరేగింపును తీసి సుజ్ఞార్ సంఘం జరుపుతున్న సమ్మెనట్లనుసాధారణంగా కార్మికులపట్లను ప్రభుత్వ అధికారులు అనుసరిస్తున్న విధానానికి నిరసనను తెలిపినది.

కోనేరు వెంకట సుబ్బయ్య
విజయవాడ, వారు
నేతి దుకాణమును
విజయదశమి రోజున
చిక్కడ్‌పల్లి బస్ స్టాండ్
వద్ద తెరచినారు.
ఇక్కడ మంచి వెన్న
కాచిన నెయ్యి దొరుకును.
దయచేసి ఒక సారి
కొనిన మీకే తెలియగలదు.
నేషనల్ ఘీస్టోర్సు
చిక్కడ్‌పల్లి.

ప్రకటన

నా క్లయింట్స్ మెసర్స్: బూర్గు నాగయ్య, కాశన్న బ్యాంకర్స్ పెండి బంగారు వ్యాపారస్తులు, జనరల్‌బజార్ సికింద్రాబాద్ వారు శ్రీ సాళ్లి స్వామి బంగారు వ్యాపారస్తులు జనరల్ బజార్ సికింద్రాబాద్ వారి మధ్యలో 1956 అక్టోబరు 25 వ తేదీ గురువారము పరియను దుర్మతి సంవత్సర ఆశ్వీజ బ॥ 6 సా॥ 3-0 x॥ బహిరంగ వేలము చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమయినది.

ఈ క్రింద చూపబడిన బంగారు సొమ్ములు శ్రీ బేటి బుచ్చయ్య వల్లు వీరన్న అన్నపేట, బోధన్‌పల్లివారు 2-2-1949 తేది (సర్వధారి సంవత్సర మాఘ శు॥ 4) నాడు హోలీ రూ. 1200/- అప్పుగా తీసుకొని హామీగా తాకట్టుపెట్టి యుండిరి. ఆ రోజునుండి కట్టీలో నా వారి వద్దనుండి రావలసిన మొత్తము హోలీ రూ. 2393-14 3 దీనికి సమానమయిన కల్దారు రు, 2043-4-6 ఈ మొత్తమును తాకట్టు కొనుటకు గాను ఈ వేలమును జరుపబడును.

1. బంగారు పట్టెడ.
2. ఒక జత బంగారు తొడకడియములు.
3. ఒక బంగారు తుప్పా.
4. ఒక జత బంగారు కట్నీలు.

(సంతకం) సి. ఎస్. మాలేశ్వర్.
సికింద్రాబాద్. అడ్వొకేట.
18-10-1956

శ్రీ సాహసమును చిత్రించిన ఉత్తమ చిత్రము.
దేశాయ్ ఫిలిమ్స్ సమర్పించు
"అలం ఆర"
తారలు: చిత్రా, దిల్‌జిత్, తివారి.
నిర్మాత, దర్శకులు: సనూభాయ్ పటేల్.
త్వరలో మీ అభిమాన థియేటరులయందు రానున్నది.
Trupix గిరీశ్ చిత్రా విడుదల.

16 వ సంయుక్త వారము.
గురుదత్ వారి 'సి- ఐ- డి'
తా॥ దేవానంద్, షకీల్, కె. ఎన్. సింగ్, జానివాకర్.
ప్యాలెస్ హైద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Ko॥
(Trupix) విజయ రిలీజ్.

2 వ సహ త్తర వారము
ప్రతిభా వారి "రేచుక్క" (తెలుగు)
తారాగణం: అంజలి, ఎన్. టి. రామారావు.
రాజేశ్వర్ టాకీస్ సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు:- 2 30, 6-0, 9-30 Ko॥
(Trpix) భ మియా రిలీజ్.

22 వ తేది సోమవారము నుండి 28 వ తేది గురువారము వరకు తగ్గి పు ధగధగలై సా॥ 2 30 K॥ ప్రత్యేక మ్యాటినీలు
శోభనాచల వారి
"పల్లెటూరి పిల్ల"
(తెలుగు)
తా, అంజలి, నాగేశ్వరావు, ఎన్. టి. రామారావు.
అశోక్ — హైద్రాబాద్.
(Trupix)

Edited, Printed & Published by N. Narotham Reddy M.A, at the Golkonda Publications Ltd, Hyderabad